


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 20-02-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 138 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## కొలువుదీరిన కొత్త మంత్రులు

### ప్రమాణం చేయించిన గవర్నర్ నరసింహన్ .. కేసీఆర్‌కు మంత్రుల కృతజ్ఞతలు



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ మంగళవారం ఉదయం 11:30 గంటలకు రాజ్‌భవన్ వేదికగా జరిగింది. పది మంది ఎమ్మెల్యేల చేత గవర్నర్ నరసింహన్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయించారు. మొదట నిర్మల్ ఎమ్మెల్యే ఇంద్రకరణ్ రెడ్డి మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన వారిలో ఈటల రాజేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీష్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సీహెచ్ మల్లారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు ఉన్నారు. ప్రమాణస్వీకారం అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్.. కొత్త మంత్రులు ధన్యవాదాలు తెలిపారు. ఆ తర్వాత మంత్రులకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నుంచి వచ్చే ఆదేశాల మేరకు సాధారణ పరిపాలన శాఖ(జీఏడీ) ఎవరెవరికి ఏయే శాఖలు కేటాయించిందీ వెల్లడిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తుంది.

ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మండలి చైర్మన్ స్వామిగౌడ్, హోంమంత్రి మహమూద్ అలీ, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు.

#### పాత కొత్తల మేలు కలయిక

తెలంగాణ రాష్ట్ర తొలి మంత్రివర్గంలో పనిచేసిన ఈటల రాజేందర్, జీ జగదీశ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఇంద్రకరణ్‌రెడ్డిలకు సీఎం కేసీఆర్ రెండో దఫా అవకాశం కల్పించారు. నిరంజన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, వీ శ్రీనివాస్‌గౌడ్, కొప్పుల ఈశ్వర్, సీహెచ్ మల్లారెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి కొత్తవారు. ఎర్రబెల్లి దయాకర్‌రావుకు రాజకీయంగా సుదీర్ఘ అనుభవం ఉంది. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు కానీ ఇప్పటివరకు మంత్రిగా పనిచేయలేదు. ఆయన మొదటిసారి మంత్రి అవుతున్నారు. సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న నిరంజన్‌రెడ్డి తెలంగాణ తొలి ప్రభుత్వంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా క్యాబినెట్ హోదాలో పనిచేశారు.

కొప్పుల ఈశ్వర్ తెలంగాణ మొదటి అసెంబ్లీలో ప్రభుత్వ చీఫ్‌విప్‌గా పనిచేయగా, వేముల ప్రశాంత్‌రెడ్డి మిషన్‌భగీరథ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. వీ శ్రీనివాస్‌గౌడ్‌ను గత ప్రభుత్వంలో పార్లమెంటరీ తరువాయి 2లో..

## బ్రాడ్ గేజ్ నుండి విద్యుదీకరణ దిశగా మార్పు

- డీజిల్ ఇంజిన్ నుంచి ఎలక్ట్రిక్ ఇంజిన్..
- మొట్టమొదటి రైలును ప్రారంభించిన ప్రధాని



వారణాశి: దేశంలోనే తొలిసారిగా డిజీల్ ఇంజిన్ నుండి ఎలక్ట్రికల్‌గా మార్చిన రైల్ ఇంజిన్‌ను ప్రధాని తన నియోజకవర్గం వారణాసిలో ప్రారంభించారు.. బ్రాడ్ గేజ్ నెట్ వర్క్ నుండి విద్యుదీకరణ దిశగా మార్పులు చేసే దిశలోనే దీన్ని ప్రారంభించారు..

బ్రాడ్ గేజ్ నుండి విద్యుదీకరణ దిశగా ... తోలి ఎలక్ట్రికల్ ఇంజిన్ ను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడి... దేశంలోనే తొలిసారిగా డిజీల్ ఇంజిన్ నుండి ఎలక్ట్రికల్‌గా మార్చిన రైల్ ఇంజిన్‌ను ప్రధాని తన నియోజకవర్గం వారణాసిలో ప్రారంభించారు.. బ్రాడ్ గేజ్ నెట్ వర్క్ నుండి విద్యుదీకరణ తరువాయి 2లో..



## జగన్‌తోనే బీసీల బలోపేతం

### ఈ నెల 28న వైకాపాలో చేరతా

### ఏపీలో బాబును ఎవ్వరూ నమ్మట్లేదు

### జగన్‌తో భేటీ అయిన కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి

హైదరాబాద్: కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి వైకాపాలో చేరనున్నారు. తన భర్త రామ్మోహన్‌రావుతో కలిసి హైదరాబాద్ లోటస్‌పాండ్‌లో వైకాపా అధ్యక్షుడు జగన్‌ను ఆమె మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కిల్లి కృపారాణి మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీన ఏలూరు వేదికగా నిర్వహించిన బీసీ గర్జనలో బీసీల తరువాయి 2లో..

## ప్రసవానంతరమూ మహిళలు పనిచేయొచ్చు



వార్త 2వ పేజీలో..

## హౌసింగ్ స్కీంపై ఆరోపణలు నిజమే

- మంత్రి గంటా పేరుతో అరాచకాలు
- టీడీపీ నేతలపై చర్యలకు డిమాండ్
- అధికారుల పాత్ర పై అనుమానాలు
- అసలైన లబ్ధిదారులకు అన్యాయం
- జన్మభూమి కమిటీ మెంబర్లే సూత్రధారులు..
- టిడిపి నేతల తీరుపై ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ఆగ్రహం



మధురవాడ : మధురవాడలో పేదల కోసం నిర్మిస్తున్న హౌసింగ్ స్కీం లో పచ్చ చొక్కా నేతల హడావుడి ఎక్కువయింది. అసలైన లబ్ధిదారులకు మొండి చేయి చూపి తమకు నచ్చిన వారికి కేటాయింపులు చేస్తున్నారు. అధికారుల ప్రమేయం లేకుండా అంతా తామే చేసుకుపోతున్నారు. ఒక్కో ఇంటికి 50 వేల నుంచి లక్ష రూపాయలు మేరకు ఇళ్ల కోసం ప్రజల నుంచి వసూళ్లు చేస్తున్నారు. ప్రజలను దగా చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ వ్యవహారం పై ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు సైతం టిడిపి నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు ఇచ్చే ఇళ్లను టీడీపి కార్యకర్తలకే ఇస్తున్నారని, ఇతర పార్టీ వారిని పక్కన పెడుతున్నారని ఆయన ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇళ్ల కోసం ప్రజల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటు వైసిపి, వామపక్షాల నాయకులు కూడా ఈ హౌసింగ్ స్కీం స్కామ్‌పై మండిపడుతున్నారు. తెలుగుదేశం పార్టీ నేతల వ్యవహార శైలిపై ధ్వజమెత్తుతున్నారు. మదురవాడ పరిధిలో గల నాలుగు, అయిదు వార్డులలో పేదల కోసం నిర్మిస్తున్న గృహాలు లబ్ధిదారుల కేటాయింపులో జరుగుతున్న అవకతవకలపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో జన్మభూమి కమిటీ సభ్యుల పాత్రపై కూడా ఆరోపణలు వెలువడుతున్నాయి. అందులో మహిళా సభ్యులు కూడా తమ వాటా ను చేజిక్కించుకుంటున్నారు. ఎన్నికల వేల హడావుడిగా ఇళ్ల కేటాయింపులు చేస్తున్న ప్రభుత్వం అసలైన లబ్ధిదారులను కాదని అనర్హులకు కేటాయింపులు చేస్తుండటంపై విమర్శలు వస్తున్నాయి. మంత్రి గంటా పేరు చెప్పి టిడిపి నేతలు అధికారులను బెదిరించి తమకు నచ్చిన వారికి కేటాయింపులు జరిగేలా చూసుకుంటున్నారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై భాదితులు సంబంధిత అధికారులు వద్ద తమకు న్యాయం చేయాలని మొర పెట్టుకుంటున్నారు. మరో వైపు ఈ వ్యవహారంపై ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు స్పందిస్తూ మదురవాడలో భారీగా హౌసింగ్ స్కామ్ జరిగిందని ఆరోపణలు చేస్తున్నారు. ఎమ్మెల్యేగా తనకు రావాలిసిన కోటా ఇళ్లను కూడా ఇవ్వకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు కేటాయించిన ఇళ్లను కూడా రాకుండా అడ్డుపడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ విషయంలో మంత్రి గంటా శ్రీనివాసరావు తరువాయి 2లో..




### మేం అధికారంలోకి రాగానే

## ప్రత్యేక హోదా

### కాంగ్రెస్ ప్రత్యేక భరోసా యాత్ర ప్రారంభం

### కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ ఊమెన్ చాందీ

అనంతపురం: కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపీకి ఐదేళ్ల పాటు ప్రత్యేక హోదా ఇస్తామని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ ఊమెన్ చాందీ హామీ ఇచ్చారు. ప్రత్యేక హోదా రాష్ట్ర ప్రజల హక్కు అని.. ఈ విషయంలో ప్రధాని మోదీ, భాజపా ప్రజలను మోసం చేశాయని ఆయన ఆరోపించారు. ప్రత్యేకహోదా భరోసా యాత్ర పేరుతో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన బస్సు యాత్రను అనంతపురం జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురంలో ప్రారంభించారు. కర్ణాటక ఉపముఖ్యమంత్రి తరువాయి 2లో..



# ప్రసవానంతరమూ మహిళలు పనిచేయొచ్చు

- స్టార్టప్‌లతో కలిసి పనిచేయొచ్చు - అది ఒత్తిడి లేని జీవనశైలికి దారి
- ఇదో సువర్ణావకాశం - ఇంటి నుండే పనిచేసే సౌకర్యం - సవాళ్లను ఎదుర్కొంటూ కాలంతో పోటీపడాలి
- అవకాశం కల్పిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ - స్టార్టప్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఐటి మంత్రి నారా లోకేష్



విశాఖపట్నం : సన్‌రైజ్ స్టేట్‌గా ఖ్యాతి గడిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీకి చెందిన ఇన్నోవేషన్ విభాగం, ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్న ప్రసవం ముగిసిన మహిళలను స్టార్టప్‌లతో కలిసి పనిచేసే అద్భుత అవకాశాన్ని కల్పిస్తున్నది. వ్యక్తిగత మరియు వృత్తి జీవితాలను సమతుల్యం చేసుకునే ప్రయత్నంలో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రసవానంతర సమయాన్ని గడుపుతున్న మహిళలను గుర్తించి, ఎపి ఇన్నోవేషన్ సొసైటీ వారి నైపుణ్యాలను మెరుగుపరిచి వాటిని స్టార్టప్‌లు సమర్ధవంతంగా ఉపయోగించుకునేటట్లుగా తద్వారా మొత్తం సమాజం అభివృద్ధి చెందేందుకు వీలు కల్పించే అవకాశాన్ని అందిస్తున్నది. అంతకుముందు నైపుణ్య అనుభవం కలిగిన మహిళలకు ఇంటి వద్ద నుండే పనిచేసే సౌలభ్యాన్ని మరియు అనువైన పని వేళలు వంటి పలు సౌకర్యాలను కల్పించడం ద్వారా స్టార్టప్‌లతో వారిని అనుసంధానించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌లో మనం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాలు అనుభవజ్ఞులైన నిపుణుల కొరత. ఇంటి నుండే పనిచేసే సౌకర్యం కల్పించడం ద్వారా, ఇతర ప్రాంతాలకు వెళ్లి పనిచేయడం ఇష్టంలేని నిపుణులనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులను ఆకర్షించడానికి కూడా వీలు కలుగుతుంది. ఈ కార్యక్రమం అటు స్టార్టప్‌లతో పాటు ఇటు మహిళలకు సమానంగా ప్రయోజనం కలిగించనున్నది.

స్టార్టప్‌లు తమ పని అవసరాల కోసం పూర్తిస్థాయి నిపుణులను నియమించు కోలేవు. మంచి అనుభవజ్ఞులను నియమించుకోవాలంటే ఖర్చు అవుతుంది వారు లేకపోతే సంస్థకు సరైన మార్గనిర్దేశం ఉండదు. అదేవిధంగా ప్రసవానంతరం మహిళలు తమ ప్రాంతం నుండి దూరంగా వెళ్లి పని చేయడానికి ఇష్టపడరు, దీనిని దృష్టిలో పెట్టుకుని తగినంత అనుభవంతో పనిచేయాలన్న ఉత్సాహం కలిగిన ప్రసవానంతర మహిళల కోసం ఇంటి నుండే పనిచేసే కార్యక్రమాన్ని ప్రారంభించాము. గత పది సంవత్సరాలుగా మహిళలు తమ ప్రసవానంతరం ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తమ కెరీర్‌లను విస్తరించుకున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.

పని చేయాలని కోరిక కలిగిన చాలా మంది మహిళలు తమ పరిస్థితుల కారణంగా తమ లక్ష్యాలను చేరుకోలేక పోతున్నారు. ముందుకు వచ్చి తమ కెరీర్‌ను పునఃప్రారంభించాలనుకునే అలాంటి ప్రతి మహిళకు ఇదొక గొప్ప వేదిక. స్టార్టప్‌లతో అనువైన షెడ్యూల్స్ ద్వారా దూర ప్రాంతాల నుండి కూడా పనిచేయడం అనేది మరొక బోనస్ అనవచ్చు. ఫలితంగా అది ఒత్తిడి లేని జీవనశైలికి దారితీస్తుంది. అనేక పెద్ద సంస్థలు తమ ఉద్యోగుల కోసం ఇంటి నుండే పనిచేసే ఆప్షన్‌ను ప్రవేశపెట్టాయి, తద్వారా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభను ఒడిసిపట్టడమే కాకుండా పని సామర్ధ్యాన్ని పెంచవచ్చు.

ఇంటి నుండి పనిచేయడం అనేది మహిళలకే కాకుండా స్టార్టప్‌లకు కూడా ఒక అద్భుత అవకాశం, ఎందుకంటే దూరంలో ఉన్న అనుభవజ్ఞులైన నిపుణులు సెలవు తీసుకోవడం అనేది పరిమితం కావడమే కాకుండా ఎంతో ముఖ్యమైన ఖర్చు ఆదా చేయడం అనేది కూడా స్టార్టప్‌లకు కలిసి వస్తుంది. సంస్థలు వివిధ ప్రదేశాల నుండి ఎంపిక చేసుకునేటప్పుడు స్థానిక మార్కెట్లను దృష్టిలో పెట్టుకోవచ్చు. స్టార్టప్‌లు ఎదుర్కునే అతి పెద్ద సమస్య ఆఫీసు స్థలం ఎంపిక చేసుకోవడం, ఇంటి నుండే పనిచేసే అవకాశం కల్పించడం ద్వారా ఈ అవరోధాన్ని అధిగమించడానికి అది వారికి సహాయపడుతుంది.

ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ ఐటి, పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించగా, విశాఖపట్టణం రుషికొండలోని సన్‌రైజ్ టవర్స్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఐటి మంత్రిత్వశాఖ ముఖ్య కార్యదర్శి కె. విజయానంద్, ఐఎఎస్; ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ, ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, విన్నీ పాట్రోలు కూడా హాజరైనారు.

## చట్టాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగహన కల్పించాలి



కంచరపాలెం : చట్టాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగహన కల్పించాలని ఎస్సి .ఎస్టీ సెల్ ఏసీపీ డి.గురుమూర్తి సూచించారు.

ఇటివలే ఎస్సి .ఎస్టీ సెల్ ఏసీపీ బాధ్యతలు స్వీకరించిన ఆయన మంగళవారం ఉదయం ఎయిర్ పోర్ట్ పొలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించారు. ఈమేరకు ఎయిర్ పోర్ట్ సి.ఐ జే .శ్రీనివాష్ ను అడిగి స్టేషన్ పరిది లో పెండింగ్ కేసులపై ఆరా తీశారు. పెండింగ్ కేసులపై దృష్టి సారించి వాటి పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.

పెందుర్తి, గొపాలపట్నం, కంచరపాలెం, ఎయిర్ పోర్ట్ పొలీస్ స్టేషన్ పరిది లో 50 కి పైగా కేసులు పెండింగ్ లో ఉన్నయని గుర్తిన్చమన్నారు. కేసులపై పురో గతి సాధించే విదంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

## రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్

### శిక్షణా కార్యక్రమం

నర్సీపట్నం : నర్సీపట్నం డివిజన్‌లో ఉన్న 10 మండలాల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, గణిత, విజ్ఞాన శాస్త్రం ఉపాధ్యాయులకు రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ జి. సాయిశైలజ మాట్లాడుతూ సమీటివ్ ఎస్సెస్మెంట్-1 (ఎస్ఎ-1) పరీక్షలో సి1, సి2, డి1, డి2 గ్రేడింగ్‌లో ఉన్న విద్యార్థుల విద్యా స్థాయి పెంచుట కొరకు ఈ కార్యక్రమం సర్వశిక్షా అభియాన్ ప్రవేశపెట్టి ందన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేసారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్‌పిలు రాధారాణి, మూర్తి, యూపి స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, గణిత, విజ్ఞాన శాస్త్రం ఉపాధ్యాయులు, సిఆర్పీలు రాజాచంద్ర, వెంకట్రావు, లోకేష్, రామలక్ష్మీ, అమృత, ఎంఇఒ కార్యాలయ సిబ్బంది సతీష్, కళ్యాణి పాల్గొన్నారు.

# పెతకంశెట్టి సేవలు మరువలేనివి



అనకాపల్లి : మునగపాక మండలంలో నాగులాపల్లి గ్రామంలో క్రీస్తు శేషులు పెతకంశెట్టి అప్పలనరసింహం 83 వ జయంతి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ , అప్పలనరసింహం మనవడు మౌరియ, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మళ్ళ సురేంద్ర పాల్గొన్నారు ముందుగా పీలా గోవింద సత్యనారాయణ దివంగత అప్పలనరసింహం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పీలా గోవింద్ మాట్లాడుతూ అప్పలనరసింహం సమితి అధ్యక్షులుగా , వుడా చైర్మన్ గా , అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు గా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని మా కుటుంబానికి రాజకీయ జీవితంలోకి తీసుకువచ్చిన ఘనత అప్పలనరసింహందే అని అలాగే నేను రాజకీయశిలో కొత్త అయినప్పటికీ గణబాబు నాకు రాజకీయంగా ఎంతో ప్రోత్సాయిస్తారని తెలిపారు అప్పలనరసింహం మనవడు మౌరియ మాట్లాడుతూ మా తాత దూరం అయి 10 సంవత్సరాలు అయినప్పటికీ నాగులాపల్లి ప్రజలు అందరు ఎంతో ప్రేమ చూపిస్తున్నారని మా తాత లాగే మా నాన్న, గణబాబు మీకు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని తెలియజేసారు. మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ అప్పలనరసింహం బౌతికంగా లేకపోయినప్పటికీ ప్రజలు అందరు గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని వారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలే వారి కుటుంబానికి ప్రజలు అందరు కృతజ్ఞతగా ఉంటున్నారని తెలియజేసారు సర్పంచ్ యల్లపు భాస్కరరావు మాట్లాడుతూ అప్పలనరసింహం తో మా నాగులాపల్లి ప్రజలు అందరితోనూ ఎంతో సన్నిహితంగా ఉండేవారని మా నాగులాపల్లి ఎంతో మంది నాయకులకి గురువర్యులు అని తెలియజేసారు ఈ కార్యక్రమంలో మాజీ ఏం. పి పి వెంకట , దాడి ముసిలి నాయుడు , ఆడారి సత్యనారాయణ , నాగులాపల్లి రాజు , భీమరశెట్టి శ్రీనివాసరావు , మద్దాల వీరు నాయుడు , మునగపాక మండల సర్పంచ్ లు , ఏం. పి. టీ సీ లు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# హత్యకేసును ఛేధించిన పోలీసులు, వీడిన హత్యకేసు మిస్టరీ



సబ్బవరం....మండలంలో చిన్నయ్యపాలెం గ్రామ సమీపంలో సర్విడు తోట ఈ నెల 16న రాత్రి ఒక మహిళ హత్య గావింప బడడంతో హంతకుని కేవలం ఒక రోజు వ్యవధిలోనే స్థానిక పోలీసులు పట్టుకుని తమ చాకచాక్యం నిరూపించారు. హంతకుడు సబ్బవరం మండలం అంతకాపల్లికు చెందిన ఆర్టీసీ డ్రైవర్ బొకం సూర్యనారాయణ (51)గా పోలీసులు గుర్తించారు.ఈ హత్యకు సంబంధించి అనకాపల్లి డిఎస్పీ ఎస్.వి.వి.ప్రసాద్ మంగళవారం విలేకర్లకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.గాజువాక మండలం రెడ్డి తుంగలం గ్రామానికి చెందిన భవానిపాండే తన భర్త సునీల్‌పాండే కుమారునితో కలిసి 10ఏళ్లుగా నివాసముంటున్నారు. అయితే సునీల్‌పాండే ఉత్తరప్రదేశ్‌కు చెందిన వాడు కావడంతో భార్యపిల్లతో తుంగలంలో కాపుర ముంటూ ఒక ప్రైవేట్ ఆటో మొబైల్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నారు. కాగా సునీల్‌పాండే భార్య భవానీ పాండే ఈ నెల 7వ తేదీన మద్దిలపాలెం ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న సబ్బవరం మండలం అంతకాపల్లికి చెందిన బొకం సూర్యనారాయణతో పరిచయం ఏర్పడి స్నేహంగా మారడంతో పాటు అక్రమ సంబంధం కూడా ఏర్పర్చుకున్నారు.ఇదిలా ఉండగా ఈ నెల 16వ తేదీన భవానీపాండే (42) విజయనగరంలో ఒక శుభకార్యానికి వెళుతున్నానని ఇంటిలో చెప్పి ప్రియుని పిలుపు మేరకు సబ్బవరం మండలం చిన్నయ్యపాలెం 16వ తేదీన సాయంత్రం చేరుకుంది.అక్కడికి ప్రియుడు వచ్చిన తరువాత ఇద్దరు కొంత సేపు సంభాషించుకుని చెరువు గట్టు దగ్గర ఉన్న సర్విడి తోట దగ్గరికి వెళ్లి ఉభయులు కొంత సేపు ఘర్షణ పడ్డారు. అనంతరం ఈ వివాదం పెరిగి పెద్దదై నిందితుడు తన ప్రియురాలు భవానీపాండే తలపై రాడ్డుతో బలంగా మోదాడు. అయితే ఆమె తలపై బలమైన గాయాలు తగలడంతో ఆమె కొన ఊపిరితో కొట్టుమిట్టాడు తుండడంతో ఆమె ఇంకా చనిపోలేదని నిర్ధారించుకుని ఆమె ఒంటిపై ఉన్న చీరను, లంగాను తొలగించి ఆమె ముక్కుపైన, నోటిపైన బలవంతంగా నొక్కిపెట్టడంతో ఆమె మృతి చెందింది. మృతురాలు సెల్‌ఫోన్ ఆధారంగా స్థానిక సిఐ కె. శ్రీనువాసరావు, దర్యాప్తు చేసి నిందితున్ని సోమవారం అరెస్ట్ చేసి మంగళవారం కోర్టుకు తరలిస్తామని అన్నారు. అతి తక్కువ సమయంలో ఈ హత్యకేసు ఛేధించిన సిఐతో పాటు ఎస్సై ప్రభాకరరెడ్డి, ట్రైనీ ఎస్సై హైమావతి, పోలీస్ సిబ్బందిని, డిఎస్పీ అభినందించారు.

మొదటి పేజీ తరువాయి

## బ్రాడ్ గేజ్ నుండి విద్యుదీకరణ దిశగా మార్పు

దిశగా మార్పులు చేసే దిశలోనే దీన్ని ప్రారంభించారు.. కాగా ప్రధాని ప్రారంభించిన రైల్ ఇంజిన్ మొదటిది.. కాగా వారణాసిలో దిగగానే డిఎల్ డబ్ల్యును దగ్గరకు వెళ్లారు ప్రధాని .. అనంతరం ఇంజిన్ ప్రారంభించిన అనంతరం ఇంజిన్‌లోకి వెళ్లి దాన్ని పరిశీలించారు...

వందశాతం ఎలక్ట్రిఫికేషన్..

ఇండియన్ రైల్వే మిషన్ 100 శాతం ఎలెక్ట్రిఫికేషన్ మరియు డి-కార్బనైజేషన్ అజెండాతో డీజిల్ లోకోమోటివ్ నుండి మార్చబడిన కొత్త నమూనా ఎలక్ట్రానిక్ లోకోమేటివ్‌లను అభివృద్ధి చేసింది.. కాగా ఈ ప్రాజెక్ట్ పనులు డిశంబర్ 22 2017న ప్రారంభించి కేవలం 69 రోజుల్లోనే దాన్ని పూర్తి చేశారు...

రవిదాస్ అలయాన్ని సందర్శించిన ప్రధాని మోడి..

ప్రధాన మంత్రి భక్తి ఉద్యమ తాంత్రిక కవి యొక్క జన్మదిన వేడుకల్లో పాల్గొనడానికి రవిదాస్ ఆలయాన్ని సందర్శించారు.. మరియు పలు ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు..అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు..

## జగన్‌తోనే బీసీల బలోపేతం

సంక్షేమం కోసం చట్టబద్ధత చేస్తానని హామీ ఇవ్వడం బీసీలపట్ల జగన్ మోహన్ రెడ్డికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతోందని ఆమె అన్నారు. బీసీల సంక్షేమ చట్టబద్ధతకు ఆకర్షితురాలినై వైకాపాలో చేరాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈనెల 28న అమరావతిలో జగన్ సమక్షంలో వైకాపాలో చేరనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. తాను పదవులేమీ ఆశించి పార్టీలోకి రావడం లేదని.. జగన్ నాయకత్వాన్ని బలపరిచేందుకు తన వంతు సాయంగా కృషిచేస్తానని చెప్పారు. పార్టీలో అందరితో కలిసి పనిచేసేందుకు తన వంతుగా ప్రయత్నిస్తానన్నారు. మంగళవారం ఉదయమే కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు చెప్పారు.

ఏపీలో బాబును ఎవ్వరూ నమ్మట్లేదు

రోజుకో మాట.. పూటకో వేషం.. వేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవహారాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, ప్రస్తుత పరిస్థితులలో బాబు వెన్నుపోటు రాజకీయాలను ఏపీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆమె తెలియజేశారు. కాంగ్రెస్‌తో టీడీపీ పొత్తును తీవ్రంగా వ్యతిరేకించిన వ్యక్తులలో తానూ ఒకరినని, టీడీపీ పొత్తు వలననే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలైందని ఆమె అన్నారు. 2009 ఎన్నికల్లో కృపారాణి శ్రీకాకుళం లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ ఎంపీగా విజయం సాధించిన విషయం తెలిసిందే. అనంతరం యూపీఏ హయాంలో కేంద్రమంత్రిగానూ పనిచేశారు.

## హౌసింగ్ స్కీంపై ఆరోపణలు నిజమే

ప్రమేయం ఉందని ఆరోపించారు. ఆయన అనుచరులు చేస్తున్న అరాచకాలు రోజు రోజుకూ శృతి మించుతున్నాయని చెప్పారు. రానున్న ఎన్నికల దృష్ట్యా ఓట్ల కోసం ఈ ఇళ్లను హడావుడిగా కేటాయింపులు చేస్తున్నారని అన్నారు. అందులో కూడా అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఏ ఓట్ల కోసమైతే ఇళ్లను అందజేస్తున్నారో. ఇళ్ల కేటాయింపులో టిడిపి నేతల తీరుపై అసంతృప్తిగా ఉన్న ప్రజలు తమ ఓట్లను టిడిపికి వేసే పరిస్థితి ఉండబోదని చెప్పారు. ప్రజల ఆలోచనల్లో మార్పు వచ్చిందని పేర్కొన్నారు. ఖచ్చితంగా ప్రజలు టిడిపి అవినీతి పాలనను తమ ఓటుతో అంతం చేస్తారని హెచ్చరించారు. ఇదిలా ఉండగా స్థానిక టిడిపి నేతలు, జన్మభూమి కమిటీ సభ్యులపై వస్తున్న ఆరోపణలపై అటు టిడిపి పెద్దలు కానీ, ఇటు అధికారులు కానీ స్పందించక పోవడం పట్ల భాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల కేటాయింపుల పేరుతో పచ్చ చొక్కా నేతలు వ్యాపారం చేస్తున్నారని మరోపక్క ప్రజా సంఘాల నేతలు విమర్శిస్తున్నారు. స్థానిక మంత్రి గంటా శ్రీనివాసరావు ఈ విషయంపై స్పందించక పోవడం దురదృష్టకరమని అంటున్నారు. ప్రతి పేద వాడికి పక్క గృహాలను అందజేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ టిడిపి కార్యకర్తలకే వర్తిస్తుందని చెబుతున్నారు. ఇళ్ల కేటాయింపుల్లో టిడిపి వారికే న్యాయం జరిగిందని అంటున్నారు. ఇతర పార్టీలకు చెందిన వారికి మొక్కుబడిగా కొందరికి మాత్రమే ఇళ్లను కేటాయిస్తున్నారని మెజార్టీ ఇళ్లన్నీ టిడిపి వారికే ఇచ్చారని ఆరోపణలు చేస్తున్నారు. అయితే అటు అసలైన లబ్ధిదారులు కూడ తమకు అన్యాయం జరిగిందని లబోదిబోమంటున్నారు. అర్హులైన వారి నుంచి అక్రమంగా పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని పేర్కొంటున్నారు.

**పేదల ఇళ్ల పై దండుకుంటున్న నేతలు..**

రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న గృహాల కోసం ప్రజలు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తూ ఉంటే మరో పక్క అధికార టీడీపీ నేతలు ఇదే అవకాశంగా భావించి సొమ్ము చేసుకుంటున్నారు. మధురవాడ పరిధిలో గల నాలుగు, అయిదు వార్డులలో నిర్మిస్తున్న ఇళ్ల కేటాయింపుల విషయంలో పచ్చ చొక్కా నేతల పైరవీలు చేస్తూ తమకు నచ్చిన వారికి ఇళ్ల కేటాయింపులు చేస్తున్నారు. నాలుగు,అయిదు వార్డులో పేదల కోసం నిర్మిస్తున్న గృహాల కేటాయింపులో భారీగా అవకతవకలు జరుగుతున్నాయి. నాలుగవ వార్డు జన్మభూమి కమిటీ సభ్యులు అయితే ప్రజల వద్ద నుంచి ఇళ్ల కేటాయింపుల విషయం లో పెద్ద మొత్తంలో సొమ్ములు వసూళ్లు చేస్తున్నారు. గత నాలుగేళ్ళ నుంచి ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని కాదని ఏ అర్హత లేని వారికి కూడా ఇళ్ల కేటాయింపులు చేస్తున్నారు. ఈ అక్రమ కేటాయింపుల విషయంలో అర్హులైన పేదలందరూ తమకు జరుగుతున్న అన్యాయం పై ఆందోళన చెందుతున్నారు. పేదల ఇళ్ల కేటాయింపులో అసలయిన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిజమైన లబ్ధిదారులకే ఇళ్ల కేటాయింపులు జరపాలని, ఇళ్ల కోసం అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న టీడీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని అటు ప్రతిపక్ష పార్టీల నేతలు ఇటు భాదితులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## మేం అధికారంలోకి రాగానే ప్రత్యేక హొదా

పరమేశ్వర్, మంత్రి డీకే శివకుమార్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో 13 రోజుల పాటు బస్సు యాత్ర సాగనుంది. మార్చి 3న శ్రీకాకుళం జిల్లాలో ఈ యాత్ర ముగియనుంది.

## కొలువుదీరిన కొత్త మంత్రులు

కార్యదర్శిగా సీఎం కేసీఆర్ నియమించారు. అయితే కోర్టు కేసు కారణంగా పార్లమెంటరీ కార్యదర్శి పదవులు రద్దయ్యాయి. దీంతో ఆయన ఎమ్మెల్యేగానే కొనసాగారు. మల్లారెడ్డి గతంలో ఎంపీగా ఉన్నారు. మొత్తంగా అనుభవజ్ఞులతోపాటు కొత్తవారికి కూడా అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ వీరికి మంత్రులుగా అవకాశం కల్పించారు.

# తెలుగుదేశం ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు

### మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ



విజయనగరం : తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. పట్టణంలో గత నాలుగున్నర సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. మంగళ వారం స్థానిక ఆర్ అండ్ బి జంక్షన్ వద్ద పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న షాపుల సముదాయానికి చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనత అన్నారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ఆర్ అండ్ బి జంక్షన్ వద్ద బడ్డీలను తొలగించి, పురపాలక సంఘం ఆధ్వర్యంలో షాపులు నిర్మించి, వారికే షాపులను కేటాయించి అద్దెకు ఇస్తామన్నారు. తద్వారా పురపాలక సంఘానికి ఆదాయం చేకూరుతుందన్నారు. వ్యాపారస్తులకు కూడా షాపులు ద్వారా మంచి వ్యాపారావకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కనకల మురళీ మోహన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు డా.వి.ఎస్.ప్రసాద్, కౌన్సిలర్ కొర్నాన రాజ్యలక్ష్మి, పార్టీ నాయకులు నమ్మి చిట్టిబాబు, ప్రసాదుల లక్ష్మీవరప్రసాద్, రాజునాయుడు తదితరులు పాల్గొన్నారు.

**ముద్ర రుణాలను సద్వినియోగం చేసుకోండి**

చిరు వ్యాపారులు, చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం ద్వారా బ్యాంకులు ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక న్యూపూర్ణ జంక్షన్ వద్ద ఉన్న కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో చిరువ్యాపారులకు ముద్ర రుణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. రుణాలను సకాలంలో చెల్లించి, తిరిగి అధిక మొత్తంలో రుణాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, కెనరా బ్యాంకు మేనేజర్ ప్రభాకరరావు, ఇతర బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# జయహో చంద్రన్న

■ టిడిపి జిల్లా అధికార ప్రతినిధి విల్లూరి చక్రవర్తి



విశాఖపట్నం: మంగళవారం జీవీఎంసీ 28వ వార్డు నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలవరం ప్రాజెక్టు సందర్శనార్థమై రెండు బస్సుల్లో 120 మంది మహిళలు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి ఆధ్వర్యంలో బయలుదేరాయి. ఈ కార్యక్రమానికి మాకు సహకరించిన విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌కు 28వ వార్డు మహిళల తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపు తున్నానని చక్రవర్తి పేర్కొన్నారు. పోలవరం వెళ్లి అక్కడ ప్రాజెక్టు పనులను చూసి 70% వరకు పూర్తయిందని మిగిలి ఉన్న 30 శాతం పనులు ఈ సంవత్సరం చివరకు పూర్తి కాగలవని తెలియజేశారు. వైఎస్సార్ సిపి పార్టీ , మరియు జనసేన పార్టీ అక్కడ పనులు ఏమి పూర్తి కాలేదని? చెబుతున్నారని, అది సరికాదని మహిళలు ముక్తకంఠంతో ఖండించారు. అనంతరం మహిళలు పోలవరం ప్రాజెక్ట్ దగ్గర జయహో చంద్రన్న ,మళ్లీ మీరే రావాలి ,థాంక్యూ సీఎం సార్ ,రెండు వేల రూపాయలు పెన్షన్ ఇచ్చిన మీకు మా వందనాలు చంద్రన్న ,ఆడపడుచుల ఆరాధ్య దైవం మా చంద్రన్న ,పెన్షను రెట్టింపు చేసిన మా పెద్ద కొడుకు చంద్రన్న అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు .ఈ కార్యక్రమంలో 28వ వార్డు వివిధ మహిళా సంఘాల అధ్యక్షురాలు విల్లూరి తిరుమల దేవి ,జ్యోతి ,సత్య మాధవి, గౌరమ్మ మంగ, రత్నం పెక్కు మంది మహిళలు పాల్గొన్నారు.

# గెడ్డలు, డ్రెయిన్లలో పూడిక తీతకు కార్యాచరణ

**గెడ్డలు, డ్రెయిన్లలో పూడికతీసి మురుగు లేకుండా చూడండి .. ప్రజా మరుగుదొడ్లను మరింత పరిశుభ్రంగా ఉంచండి**

**అపారిశుధ్యమే అనారోగ్యానికి హేతువు .. అన్ని ఓపెన్ సైట్స్‌ను పరిశుభ్రపరచండి**

**ప్రజలు బాధ్యతాయుతంగా పరిశుభ్రతకు దోహదపడాలి**

**.. జివిఎంసి కమిషనర్ హరినారాయణన్**



విశాఖపట్నం: గెడ్డలు, డ్రెయిన్లలో పూడికతీతకు కార్యాచరణ రూపొందించి నిర్వహించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. నాలుగవజోన్ 36, 43వ వార్డులు ఆర్.పి.పేట, గొల్ల కంచరపాలెం, రెడ్డి కంచరపాలెం, దుర్గానగర్‌లలో మంగళవారం పర్యటించి పలుసూచనలు చేశారు.

మొత్తం గెడ్డ మార్గాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గెడ్డలు, డ్రెయిన్లలో పూడికతీసి మురుగు లేకుండా చూడాలని పేర్కొన్నారు. ప్రజా మరుగుదొడ్లను సందర్శించి మరింత పరిశుభ్రంగా నిర్వహించాలని సూచించారు. డ్రెయిన్ల పై స్లాబ్ వేసి ఆక్రమించినందున వాటిని తొలగించాలని ఏసిపి లింగేశ్వరరెడ్డిని ఆదేశించారు. అదేవిధంగా కోవెలను ఆనుకొని గెడ్డపై స్లాబ్‌ను తొలగించుకోవాలని పేర్కొన్నారు.

అపారిశుధ్యం అనారోగ్య హేతువని తెలిపారు. అన్ని రోడ్ మార్జిన్లను సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు. అన్ని ఓపెన్ సైట్స్‌ను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. 36వ వార్డుకు చెందిన ఆర్.పి.పేట, గొల్ల కంచరపాలెం, రెడ్డి కంచరపాలెం, దుర్గానగర్‌లలో పర్యటించారు. అన్ని గోడలు, నడకదారులు, స్తంభాలు పై మ్యూరల్ పెయిమటింగ్స్ వేసి పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. అపారిశుధ్యం, ప్రజారోగ్యానికి భంగం కలిగించే విధంగా మటన్‌షాపు ను నిర్వహిస్తున్న వానికి, దుర్గానగర్ మెయిన్‌రోడ్‌లో నిర్వహిస్తున్న చికెన్‌షాపుకు అయిదువేల చొప్పున జరిమాన విధించారు. ప్రజలు బాధ్యతాయుతంగా పరిశుభ్రతకు దోహదపడాలని పిలుపునిచ్చారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ రమణమూర్తి, ఏసిపి లింగేశ్వరరెడ్డి, ఏడి(హెచ్) దామోదర్, ఇఇలు మోహర్‌బాబా, కేశవరెడ్డి, నరశింహారావు, చిరంజీవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# యూనివర్శిటీలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తా

■ సమస్యల నివారణకు వైకాపా ముందుంటుంది
■ ఏయూలో వైఎస్ఆర్ సీపీ ట్రేడ్ యూనియన్ ఏర్పాటు
■ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాస్ వంశీకృష్ణ



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రా యూనివర్శిటీలో నూతనంగా వైఎస్ఆర్ సీపీ ట్రేడ్ యూనియన్ ఏర్పాటు చేయడమైనది. ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు, గౌరవ అధ్యక్షుడు మరియు కమిటీ సభ్యులు తూర్పు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శ్రీనివాస్ వంశీకృష్ణను కలియడం జరిగింది. పార్టీ ఎల్లప్పుడూ తోడ్పాటును అందిస్తుందని, అందరూ కష్టపడి తమవంతుగా పార్టీ బలోపేతానికి మరియు అధికారంలోకి రావడానికి కృషి చేయాలని కోరారు. యూనివర్శిటీలో అందరి సమస్యలు పరిష్కరించేందుక తన వంతు సహాయ సహకారాలందిస్తానని, వైకాపా ఎప్పుడూ ఆ విషయంలో ముందుంటని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఎస్‌వికె శ్రీనివాస్ , ప్రెసిడెంట్ సిహెచ్ లక్ష్మణబాబు, జనరల్ సెక్రటరీ ఎం అప్పలరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌష్ బాబా, వైస్ ప్రెసిడెంట్ సీతారామ రెడ్డి, త్రినాధ్ రెడ్డి, గౌరీ శంకర్, కన్నయ్యరెడ్డి, అప్పారావు, రమేష్, బుద్దం శివ, కొయ్యి కాశి మరియు ముఖ్య నాయకులు కమిటీలో ఉన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- కాలువలు, రోడ్ల పనులకు నిధులు మంజూరు
- ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు
- స్థానికుల సమస్యలు పరిష్కరిస్తా
- నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు
- రాష్ట్ర గొర్రెలు, మేకల ఫెడరేషన్ డైరెక్టర్



కంచరపాలెం: వార్డులో స్థానికుల సమస్యలను అధికారులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వారి సహకారంతో సమస్యను అధిగమిస్తామని రాష్ట్ర గొరైల మేకల ఫెడరేషన్ డైరెక్టర్, 37వ వార్డు అధ్యక్షుడు గంకల అప్పారావు తెలియజేశారు. మంగళవారం ఉదయం 37వ వార్డు పరిధిలో గల నీలకంఠ నగర్ గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి వారికి గల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు వారికీ గల ముఖ్య సమస్య రోడ్లు కాలువలు మెట్లు అని తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి నియోజకవర్గం ఎమ్మెల్యే పెనుమత్స విష్ణుకుమార్ రాజుకు తెలియజేశారు.

అందుకు స్పందించిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అధికారులతో సంప్రదించి రోడ్లు ,కాలువలు నిర్మించుటకు 30 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారు .దీంతో మంగళవారం రోడ్లు, కాలువలు మెట్లు పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.

అనంతరం గంకల అప్పారావు మాట్లాడుతూ నిధులు మంజూరు చేయించి నందుకు ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకు ధన్యవాదాలు తెలియజేసారు

# డీఎస్‌సీ రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు విజేత సోమ సత్యశేఖర్‌కు సత్కారం

## 75 ఏళ్ల గ్రంథాలయం చరిత్రో ఇదే మొదటిసారి

విశాఖపట్నం: డీఎస్‌సీ-పీజీటీ (పోస్టు గ్రాడ్యుయేషన్ టీచర్) పోస్టులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పరీక్షల్లో అనకాపల్లికి చెందిన శ్రీ గౌరీ గ్రంథాలయం పాఠకుడు పెతకంశెట్టి సోమ సత్యశేఖర్ (హాల్ టిక్కెట్ నెం. 18032040000648 40014105) ఇంగ్లీష్ విభాగంలో 66.5 మార్కులు పొంది రాష్ట్రంలోనే మొదటి ర్యాంకు సాధించగా డీఎస్‌సీ-టీజీటీ (ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్) పోస్టులకు నిర్వహించిన పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో 10వ ర్యాంకు సాధించారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని మంగళవారం శ్రీ గౌరీ గ్రంథాలయం కార్యవర్గం ఆయన్ని ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో శ్రీ గౌరీ గ్రంథాలయం అధ్యక్షుడు మళ్ల సత్యనారాయణ, కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, సహాయ కార్యదర్శులు కర్రి గంగాధర్, కె.ఫణిభూషణ్ శ్రీదర్, సభ్యులు కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్ఎఫ్ఐ), కాండ్రేగుల జగ్గారావు, కర్రి హనుంతరావ, వ్యవసాయ దార్ల సంఘం కార్యదర్శి భీశెట్టి కృష్ణఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విజేత సోమ సత్య శేఖర్ మాట్లాడుతూ విద్యపట్ల ఆసక్తి ఉన్న నిరుపేద విద్యార్థులకు శ్రీ గౌరీ గ్రంథాలయం ఉపాధి శిక్షణా కేంద్రంగా, దిక్సూచిగా నిలుస్తుందన్నారు. బయట ఎక్కడా శిక్షణ తీసుకోలేదని, కేవలం గ్రంథాలయం ద్వారానే విజయం సాధించానన్నారు. రోజుకు 8 గంటల నిర్విరామంగా చదివి విజయం సాధించానన్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో శ్రీ గౌరీ గ్రంథాలయం డీఎస్‌సీ పరీక్షకు నిర్వహించిన ఉచిత శిక్షణ తన విజయానికి దోహదపడిందన్నారు. చిన్నతనం నుంచి ఉపాధ్యాయుడు కావాలన్న తన ఆశ నెరవేరిందన్నారు.



***75 ఏళ్ల చరిత్రలో ... ఎన్నో విజయాలు ...***

ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో రాష్ట్రంలోనే మొదటిసారిగా గ్రంథాలయంలో డీఎస్‌జీ-ఎస్‌జీటీ పోస్టులకు ఉచిత శిక్షణ ఇచ్చాం. ఈ శిక్షణ గ్రంథాలయ పాఠకుడు పెతకంశెట్టి సోమ సత్యశేఖర్ విజయానికి కొంత దోహదపడిందని గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ పేర్కొన్నారు. గ్రంథాలయం ఏర్పాటైన 75 ఏళ్ల కాలంలో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు గ్రంథాలయం పాఠకునికి రావడం ఇదే మొదటిసారి అని వెంకటరమణ తెలిపారు.


రక్షణ మంత్రిత్వ శాఖ
నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఆర్‌టిసి/18-19/145**

1. ఎన్‌డి(వి) వద్ద ఎమ్ఎఫ్ఎబి విభాగము కొరకు 01 నెం.లు 800 టన్నుల హైడ్రాలిక్ ప్రెస్ సరఫరా, ఇన్‌స్టాలేషన్ టెస్టింగు మరియు కమీషనింగు కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 5,00,000/- (ది అడ్మిరల్ సూపరింటెండెంట్, విశాఖపట్నం వారి పేరున)** లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 23 ఫిబ్రవరి 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0218/1819** **డిజిఎం(ఆర్‌పి)**

రక్షణ మంత్రిత్వ శాఖ
నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎస్‌ఇఆర్/18-19/193**

1. నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం సిఎస్ఎఫ్ఓ విభాగపు 02 నెం.లు స్నిఫ్ఫర్ డాగ్‌లు మరియు 02 నెం.లు గార్డ్ డాగ్‌లు మరియు 04 నెం.లు హ్యాండ్లర్లు సేవలు అద్దె కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 48,600/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 09 మార్చి 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0209/1819** **డిజిఎం(ఆర్‌పి)**

రక్షణ మంత్రిత్వ శాఖ
నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఓ & ఎం/18-19/192**

1. ఎన్‌డి(వి) వద్ద 01 సంత్సరం కాలం పాటు, ఎమ్‌వైఎస్ విభాగపు నాలుగు నెం.లు 1 మెగావాట్ల కంటెయినరైజ్డ్ డీజిల్ జనరేటర్లకై కార్యచరణ & నిర్వహణ కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 1,69,700/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. **ప్రి-బిడ్డు సమావేశం:** ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 22 ఫిబ్రవరి 19/1030 గం.లకు టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.

4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 09 మార్చి 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0208/1819** **డిజిఎమ్ (ఆర్‌పి)**


# *టిడిపి ప్రభుత్వం..ముస్లీం సంక్షేమ ప్రభుత్వం*

## *రూ.50లక్షలతో.. షాథకానా ఆధునీకరణ*



విశాఖపట్నం : దుల్హన్ పథకానికీ.. విశేషఆధరణ మైనార్టీ రుణాలు, శిక్షణా తరగతులు ఇమా మ్, ఖాజీలకు జీతాలు ఇస్తున్నాం ఎమ్మెల్యే వాసుపల్లి టిడిపి ప్రభుత్వం.. ముసీం సంక్షేమ ప్రభుత్వం అని ఎమ్మెల్యే వాసుపలిగణేష్కుమార్ ఉద్ఘాటిం చారు.

రూ.50లక్షలతో చేపడు తునథన్ షాదీకానా ఆధునీకరణ పనుల కుఆయన ఈ రోజుశంఖుస్థాపన చేశారు. ఆధునీరణ పనులు వేగంగాపూర్తిచే స్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముస్లీం సంక్షేమం కోసం.. సిఎం చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు అందుబాటులోకి.. తీసుకు వచ్చారన్నారు. నిరుపేద ముస్లింలకు రుణాలు ఇచ్చి వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడం, పలుజీవనో పాధి అంశాల్లో శిక్షణివ్వడం చేస్తున్నామన్నారు. మహిళలకుకుట్టుమి షన్లు వంటి జీవనోపాధి అందించపరికరాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమఫలాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మజీదులు, షాదీఖానాలను దశలవారీగా ఆధునీకరిస్తున్నామన్నారు. ఇమామ్, ఖాజీ లకుగౌరవ వేతనాలు అందిస్తున్నామన్నారు. ముఖ్యంగా ముస్లిం యువత వివాహ లకోసం అందిస్తోన్నదులన్ పథకంకువిశేషఆధరణ వస్తోందన్నారు. నిరుపేద ముస్లింలకు ఈ పథకం కొండంత భరోషా అందిస్తోందని కొనియాడారు. దుల్హన్ పథకాన్నీ ఎక్కువమంది ముస్లింలుసద్వినియోగం చేసుకోవడం మంచిపరిణా మం అని హరం వ్యక్తం చేశారు.

ముస్లింలపమస్యలపరిష్కరించడం కోసం ప్రతీ శుక్రవారం 23వ వార్డుజామియామజీదు సమీపం లో ముస్లిం ప్రజాదర్బార్ నిర్వ హిస్తున్నామన్నారు. వాసుపల్లి దానేష్ బాబ్జి హనీఫ్ జస్రుల్లా, అపర్ఘాన్, మేలపల్లి శ్రీను, కొల్లి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# *ఎన్ ఎఫ్ ఎస్ జె రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా : పలివేల ఈశ్వరి*



విశాఖపట్నం : నేషనల్ ఫోరం సోషల్ జస్టిస్ న్యూఢిల్లీ నుంచి జాతీయ ఉమెన్ రైట్స్ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పలివేల ఈశ్వరుని నియమిస్తున్నట్లు నేషనల్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ జాతీయ అధ్యక్షులు నెల్లి గురుదేవ్ జీ జాతీయ ఉమెన్ రైట్స్ చైర్ పర్సన్ అనురాధ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు ఈ మేరకు జాతీయ ఉమెన్ వింగ్ ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వరి నిమక పత్రాన్ని ఆమెకు అందించారు ఈ సందర్భంగా ఈశ్వరి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హత్యాచారాలు మరియు లైంగిక వేధింపులకు చాలామంది మహిళలు గురవుతున్నారని వీరికి పూర్తి న్యాయం చేసేలా పోరాడుతామని ఇదేవిధంగా పార్లమెంటు మహిళల బిల్లు వచ్చే విధంగా రానున్న రోజుల్లో పోరాటం చేస్తామని ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్ర మహిళలకు అండగా ఉంటామని రాష్ట్రంలో ఏ ఒక్క మహిళకు అన్యాయం జరిగినా వారికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని నాపై ఉంచిన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తానని నాకు ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ నాయకులకు మరియు విశాఖ మీడియా కోఆర్డినేటర్ యు వెంకటేశ్వరరావు జాతీయ ఎస్ సి వింగ్ యూత్ అధ్యక్షులు అనపర్తి సుదర్శన్ జాతీయ కార్యదర్శి జయశ్రీ బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ విశాఖ ఓబిసి యూత్ నాయకులు మణికంఠ తెలుగు రాష్ట్ర ఓబీసీ కన్వీనర్ సంతోష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 51 వార్షికోత్సవము

భీమునిపట్నం : స్థానక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 51 వార్షికోత్సవము ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి.ఉమారాణి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో కలిపిస్తున్న మధ్యాహ్న భోజనము ఉచిత పాఠ్యపుస్తకాలు,త్రాగునీరు సదుపాయాలను వినియో గించు కొని మెరుగు అయిన ఫలితాలు సాధించాలని విద్యార్థులు ఉన్నత మైన విద్యని అభ్యసించాలని ఆమె ఆకాంక్షించారు. అలాగే కోర్పొరేట్ విద్య కన్నా ఒత్తిడి లేని ప్రభుత్వ కళాశాల విద్య మిన్న అని తెలిపారు.విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకర్షించాయి,ఈ కార్యక్రమం లో లేక్చరర్స్ విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.




GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION VIZAG

'e' Procurement Tender Notice No.48/2018-19/EE-VI/DB/ Dt:16-02-2019 & 49/2018-19/EE-VI /DB/ Dt:18-02-2019

| | | |
|---|---|---|
| 01. Number of Works | : | 05 Nos. |
| 02. Value of Works | : | Rs.4050882/- |
| 03. Down Loading Starting Date | : | 16-02-2019 & 18-02-2019 @ 10.00 PM. |
| 04. Down Loading End Date | : | 28-02-2019 @ 04.00 PM. |

Note: For any other details required in respect of above tender notice, please contact E.E-VI before applying for tender schedules and visit us: @ www.apeprocurement.gov.in website.

Executive Engineer-VI

# విజయభాను

## సంపాదకీయం

### విస్తృతంగా ప్రతిభా పాటవాలు

గంపెడు ఆశలతో అమెరికాకు వెళ్ళిన వందలాది మంది మన దేశ విద్యార్థులు చట్టం చిక్కుల్లో చిక్కుకొని విలవిలలాడటం విషాదకరం. చట్టాన్ని అతిక్రమించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యార్థుల్లో తెలంగాణ వారు కూడా భారీ సంఖ్యలో ఉన్నారు. చదువుకోవడానికి మాత్రమే అనుమతి పొందిన విద్యార్థులు, చదువు ముగిసిన తర్వాత స్వదేశం వెళ్ళకుండా, బోగస్ విద్యాసంస్థల్లో చేరి చట్టవిరుద్ధంగా కొనసాగుతున్నారనేది అమెరికా అధికారుల ఆరోపణ. ఈవిధంగా అక్రమంగా ఉంటున్నవారిని వల పన్ని పట్టుకోవడానికి అక్కడి అధికారులే ఒక బోగస్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేసి, అందులో చేరినవారిని, చేర్పించినవారిని అరెస్టు చేస్తున్నారు. భారతీయ విద్యార్థుల ఫీజుల రూపంలో అమెరికాకు ఏటా ఆరు వందల కోట్ల డాలర్ల మేర ఆదాయం లభిస్తున్నది. అమెరికాకు భారత దేశంతో సౌహార్ద్ర సంబంధాలున్నాయి. భారతీయులు అమెరికా ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఎంతో సేవలు అందించారు. ఇప్పుడు ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యార్థులు కూడా విద్రోహులో, ఉగ్రవాదులో కారు. పొట్ట పోసుకోవడానికి వచ్చిన విద్యార్థులపై మానవీయంగా వ్యవహరించడం అమెరికా బాధ్యత. అమెరికాలో బోగస్ విశ్వవిద్యాలయాలున్న మాట నిజం. అటువంటివాటిలో కొందరు విదేశీ విద్యార్థులు చేరుతున్నదీ నిజమే. ఈ అక్రమ పోకడల ను మార్గాలను అరికట్టాలంటే, అమెరికా అధికారులు చేయాల్సింది ప్రమాణాలు లేని విశ్వవిద్యాలయాలను అరికట్టడం. నిబంధనలను కఠినంగా అమలుచేయడం. కానీ బోగస్ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పి విద్యార్థులను ప్రలోభపెట్టి, శిక్షించడం ఎంతవరకు నైతికమనే ప్రశ్న తలెత్తుతున్నది. అమెరికాలో చట్టానికి చిక్కిన విద్యార్థులు తప్పు తెలిసి చేసినా ఏ పరిస్థితుల్లో చేశారనేది కూడా పరిగణనలోకి తీసుకోవాలె. సాధారణంగా అమెరికాకు భారతీయ విద్యార్థులు రుణం తీసుకొని వెళ్తారు. రెండేండ్ల చదువు తర్వాత ఉద్యోగానికి అనుమతి లభిస్తుందో లేదో తెలువదు. తీరా ఉపాధి వీసా లభించకపోతే మరో రెండేండ్ల కోర్సులో చేరి అక్కడే కొనసాగుతారు. ఫీజుల కోసం, బతుకడానికి కష్టాలు మొదలవుతాయి. ఇవన్నీ తమను ప్రేమతో పెంచిన తల్లిదండ్రుల కు కూడా చెప్పుకోలేని దయనీయస్థితి వారిది. కళాశాలలో చేరిన మొదటిరోజు నుంచే ఐచ్ఛిక ఆచరణాత్మక శిక్షణ (ఓపీటీ) లభించిందీ అంటే ఆ విశ్వవిద్యాలయంపై అనుమానం రావలిసిందే. కానీ అటువంటి విద్యాసంస్థ దొరుకడమే మహాభాగ్యంగా విద్యార్థులు భావిస్తారు. అక్కడి పరిస్థితిపై అందరికి పూర్తి అవగాహన ఉండదు. పల్లె నుంచి పట్నం పోయినా, అమెరికా తదితర దేశాలకు వెళ్ళినా వలసపోయిన వారి ఆలోచనాధోరణిపై తమకన్నా ముందువచ్చిన వారి అనుభవాల ప్రభావం ఉంటుంది. అమెరికా పాలకులు తమకు చౌకగా శ్రమజీవులు కావాలనుకున్నప్పుడు, చట్ట విరుద్ధంగా ఉంటున్న వారిపట్ల, చదువుతూ ఉద్యోగాలు చేస్తున్న వారిపట్ల చూసీ చూడనట్టు వ్యవహరించారు. ఈ అనుభవాలె ఇక్కడినుంచి అనేకమంది యువతీ యువకులు అప్పుచేసి అమెరికా వెళ్ళడానికి ప్రేరణగా మారాయి. కానీ అమెరికా పాలకులు తమ అవసరం తీరిన తర్వాత నిబంధనలను కఠినంగా అమలుచేస్తున్నారు. ఈ విధానపరమైన మార్పు విద్యార్థుల నెత్తిపై పిడుగుపాటుగా మారింది. తల్లిదండ్రులు ఎంతో ప్రయాసపడి అమెరికాకు పంపిస్తే, ఉత్త చేతులతో తిరిగిరావడం విద్యార్థులకు బాధగానే ఉంటుంది. కానీ మెడపట్టి గెంటుతున్నప్పుడు, గౌరవంగా తిరిగివచ్చి స్వదేశంలో కానీ మరో దేశంలో కానీ తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించడమే ఉత్తమమైన మార్గమని న్యాయనిపుణులు సూచిస్తున్నారు. అమెరికాలో దిక్కుతోచకుండా ఉన్న విద్యార్థులను ఆదుకోవడానికి టీఆర్ఎస్ అనుబంధ విభాగం, కొన్ని ప్రవాస సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమైనది. తెలంగాణ సమాజం కూడా వచ్చే విద్యార్థులకు నైతిక మద్దతు ఇవ్వాలె. తప్పయినా ఒప్పయినా అమెరికా ప్రభుత్వం తన అవసరాలకు తగినట్టు తన విధానాలను అమలుచేస్తున్నది. కానీ మనం చేయవలసింది ఏమిటనేది కూడా ఆలోచించాలె. భారత ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థులను ఈ సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి తన శక్తిమేర కృషిచేయాలె. ఈ సమస్యను ఇక్కడి తో వదిలేయకూడదు. కేంద్ర ప్రభుత్వం, భారతీయ సమాజం ఈ పరిస్థితులపై మరింత విస్తృత చర్చ జరుపాలె. ఒకప్పుడు వైద్యులు, ఆ తర్వాత ఇంజినీర్లు - ఇంకా భిన్నరకాల ఉన్నత విద్యావంతులను అమెరికా అవసరాలకు తగినట్టు తయారు చేయడం తప్ప మనకు గత్యంతరం లేదా అనేది నిపుణులు ఆలోచించాలె. యువతకు ఇతర దేశాలకు వెళ్ళవలసిన పరిస్థితులు ఎందుకు ఏర్పడుతున్నాయి?

## విద్యార్థులకు క్రీడా దుస్తులు, పుస్తకాలు పంపిణీ

**పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు గుండాబాల మోహన్ కుటుంబ సమేతంగా పుస్తకాల పంపిణీ**



శ్రీకాకుళం : రూరల్ మండలం పెద్దపాడు గ్రామపంచాయతీ పరిధిలో గల పెద్దపాడు ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయం సుమారుగా 270 మంది విద్యార్థినీ, విద్యార్థులకు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు గుండాబాల మోహన్ ఆయన సతీమణి స్వాతి బిందు, వారి కుమారుడు లిఖిత్, కుటుంబ సమేతంగా 8000 వేలు, విలువచేసే క్రీడా దుస్తులు ఎక్కాల పుస్తకములు , కలములు, ఉచితంగా పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన, ప్రధానోపాధ్యాయులు యస్ కాసులు బాబు, వ్యాయామ ఉపాధ్యాయుని కి అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఇదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఎం శ్రీనివాస్, పి సత్యవతి, ఏ అప్పలనాయుడు, కే పావని, పి ఝాన్సీ లక్ష్మి, బి సూర్యనారాయణ, కె సురేష్ కుమార్, డి రవి బాబు, పి నీలిమ, బి ఎస్ నాయుడు, క్రాఫ్ట్ ఉపాధ్యాయిని బి త్రివేణి, వ్యాయామ ఉపాధ్యాయుని కి ప్రత్యేక అభినందన తెలిపారు . కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మళ్లీ మనమే గెలుస్తాం

**- నవ్యాంధ్రలో రెండవసారీ తెదేపాదే విజయం - ప్రజలు 'దేశం' పక్షమే ఉన్నారు**

**- సంక్షేమ పథకాలన్నీ పూర్తి మెజార్టీ తెస్తాయి - చేసిన పనులను చెప్పండి - చేస్తున్న పనులనూ చెప్పండి**

**- చేయాల్సిన పనులను రికార్డు చేయండి - ఇంటింటికీ వెళ్ళండి**

**- కోట్ల రూపాయల ప్రగతిని గణాంకాలతో వివరించిన మంత్రి ఉమా**



ఇబ్రహీంపట్నం:- మళ్ళీ మనమే గెలుస్తామని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న విప్లవాత్మక సంక్షేమ పథకాలన్నీ తిరిగి రెండోసారి కూడా నవ్యాంధ్రలో తెలుగుదేశంపార్టీనే అధికారంలోకి తెస్తుందని ఏపీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్పష్టం చేసారు. మంగళవారంనాడు కొండపల్లిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మైలవరం నియోజకవర్గ సమన్వయకమిటీ మరియు ఏరియా కోఆర్డినేటర్ల సమావేసం నిర్వహించారు. దాదాపు రెండుగంటలు జరిగిన ఈ సమావేసంలో మైలవరం నియోజకవర్గంలో ఐదేళ్ళ కాలంలో చేసిన ప్రగతి పనులను మంత్రి ఉమా గణాంకాలతో వివరించారు. గ్రామాల వారీగా, మండలాల వారీగా, ప్రాంతాల వారీగా ఏఏ ఏరియాల్లో ఏ ఏ అభివృద్ధి పనులను చేపట్టిందీ వివరించి చెప్పారు. చెప్పిన పనులనే కాకుండా చెప్పని పనులను కూడా ఏవేవి చేసారో వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలనీ నూటికి నూరుశాతం మైలవరం నియోజకవర్గంలో అమలు జరిగినట్లు తెలిపారు. సీసీ రోడ్లు, పక్కా డ్రైన్లు, ఇంటింటికీ కుళాయి, ముఖ్యమంత్రి సహాయ నిధి, చంద్రన్న భీమా, పింఛన్లు, ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, ప్రభుత్వ భవనాలు, పాఠశాలల అదనపు తరగతిగదులు, బీసీ రెసిడెన్షియల్స్ ఇలా ఒక్కొక్క అభివృద్ధి పనిని స్వయంగా మంత్రిగారే వివరించి చెప్పారు. వీటితో పాటు ఐదుకోట్లతో చేపట్టిన చింతలపూడి ఎత్తిపోతల పథకం, ఎన్ హెచ్ -30, పవిత్ర సంగమం పనులు, కొండపల్లి ఖిల్లా అభివృద్ధి, పూరగుట్టలో వెయ్యి మందికి నివేశన స్థలాలు, జక్కంపూడి హౌసింగ్ కాలనీ వంటి కోట్ల రూపాయల అభివృద్ధి పనులను గూర్చి కూడా ఆయన వివరించారు. ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త చేసిన పనులను, చేస్తున్న పనులను ప్రజలకు వివరించి చెప్పాలని తెలిపారు. చేయాల్సిన పనులుంటే వాటిని రికార్డు చేసి సత్వర పరిష్కార దిశగా పనులు చేయాలని పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి మరీ ప్రభుత్వ పనితీరును వివరించాల్సిన బాధ్యత ఉందని ఉద్ఘాటించారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే తెదేపా ప్రభుత్వానికి శ్రీరామ రక్షలని పేర్కొన్నారు. రాష్ట్రం ఉన్న ఆర్థిక లోటు ఉన్నా, ఎన్నో సంక్షేమ పథకాలను కోట్ల రూపాయలలో అమలు చేయటాన్ని ప్రజలు గుర్తించారని ఆయన వివరించారు. పెంచిన పింఛన్లు, పసుపు కుంకుమ, అన్నదాత సుఖీభవ వంటి పథకాల అమలు తెలుగుదేశం పార్టీ గెలుపుకు సోపానాలుగా నిలుస్తాయని మంత్రి ఉమా అభిప్రాయపడ్డారు.

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకపోతే రాష్ట్రంలో అభివృద్ధి మరో 20ఏళ్లు వెనుకబడిపోతుందని, సీమాంధ్ర ప్రజల కలలు కల్లలుగా మిగులుతాయని ఆయన గుర్తు చేసారు. ప్రతిపక్ష వైకాపా పార్టీ కుట్రలను, అబద్దపు ప్రచారాలను భస్మీపటలం చేసి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సైనికుల్లా ముందుకెళ్లాలని ఆయన పేర్కొన్నారు. దేశం పార్టీ కార్యకర్తలు లేకుండా తెలుగుదేశం పార్టీ లేదని, అన్ని వేళలా తెదేపాకు అండదండలు వారేనని ఆయన పదే పదే కార్యకర్తల పనితీరును ప్రసంశించారు.

## ఘనంగా నల్లమారమ్మ అమ్మవారి జాతర



అనకాపల్లి : మండలం రామాపురం గ్రామంలో వెలసియున్న నల్ల మారమ్మ అమ్మవారి జాతర మహోత్సవం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. వేకువజాము నుంచి ఆలయం వద్ద భక్తులతో రాకతో కిటకిటలాడింది. అమ్మవారిని టిడిపి నాయకులు ప్రముఖ వైద్యులు కాంద్రేగుల విష్ణుమూర్తి సత్యవతి దంపతులు దర్శించుకున్నారు. వీరికి ఉత్సవ కమిటీ సభ్యులు గణేష్ , శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు డాక్టర్ సత్యవతి దంపతులు ను ఘనంగా సత్కరించారు.

## సమయం

### 'లేవండి... మేల్కొనండి...'

జాతిని మేల్కొల్పి
జన్మించి
మనిషికి మూఢ విశ్వాసం
ప్రభల శత్రువని
మనసుని బలహీనపరచే
వినాశనకారి అని తెల్పి
వీటిని అధిగమింప
దివ్య ఉపనిషత్తులను
ఆశ్రయించమని
ప్రభోధించి
స్పందించే హృదయం
ఆలోచించే మెదడు
సహాయ పడే గుణం
యువతకు ప్రథమ లక్షణమని
ఓ... నా ధీర వత్సలారా...
లేవండి... మేల్కొనండి...
మహత్కార్యాలు సాధించడానికే
మనం జన్మించామని
యువకులను సంఘటిత పరచడానికి
తాను జన్మించానని
ఎలుగెత్తి చెప్పిన
మార్గదర్శకుడు
వివేకానందుడు.

...రచయిత
ఆర్.శంకర్

## పంచాంగం

మాసం : పుష్య; తిథి :బ॥ పాడ్యమి రా7.41; మఘ ఉ.9.27; సా.వ.4.55ల 6.25.

బుధవారం 20-02 -2019

**మేషం** : విద్యార్థులకు హడావుడి, తొందరపాటు తగదు. పెద్దల సలహను పాటించండి మీ గౌరవాన్ని నిలబెట్టుకుంటారు. రాబడికి మించిన ఖర్చులు తప్పనిసరి చెల్లింపులు వల్ల ఆటుపోట్లు తప్పవు. మీ సంతానం ఉన్నత విద్యల కోసం కొత్తకొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. అవివాహితుల్లో నూత నోత్సాహం చోటుచేసుకుంటుంది. **వృషభం:** ఆర్థిక లావాదేవీలు, వ్యాపారాలు సంతృప్తికరంగా సాగుతాయి. ఇతరుల ముందు వ్యక్తిగత విషయాలు వెల్లడించడం మంచిది కాదని గమనించండి. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. విద్యార్థుల మొండివైఖరి ఎంతో చికాకు కలిగిస్తుంది. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. **మిథునం** : ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. బంధుమిత్రులతో సఖ్యత నెలకొంటుంది. స్త్రీలకు ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయి. ప్రభుత్వ కార్యక్రమాలలోని పనులు వాయిదా పడతాయి. రాజకీయ నాయకుల పర్యటనల్లో ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదు. **కర్కాటకం** : ప్రేమికుల మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తుతాయి. ప్రయాణాలు చికాకు పరుస్తాయి. కొబ్బరి పండ్లు, పూల నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు కలిసిరాగలదు. హుందాగా మెలిగి అందరినీ ఆకట్టుకుంటారు. బంధువులతో సంబంధాలు మెరుగుపడతాయి. విద్యా సంస్థలలోని ఉపాధ్యా యులకు ఒత్తిడి అధికంగా ఉంటుంది. **సింహం** : ఉపాధ్యాయులకు యాజమాన్యం ఒత్తిడి అధికం. ప్రముఖుల కలయిక సాధ్యం కాదు. ఆహార వ్యవహారాల్లో మెలకువ వహించండి. అపరిచిత వ్యక్తులు తప్పుదారి పట్టించేం దుకు యత్నిస్తారు జాగ్రత్త వహించండి. మీ ప్రమేయం లేకున్నా మాటపడవలసి వస్తుంది. వైద్య రంగాల వారికి అన్ని విధాల కలిసిరాగలదు. **కన్య** : ఉపాధ్యా యులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. అనుకోకుండా పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాల్లో కొత్తకొత్త పథకాలతో కొనుగోలుదార్లను ఆకట్టుకుంటారు. బంధువుల నుంచి సమస్యలు తలెత్తుతాయి. స్త్రీలకు అయిన వారి నుంచి ఒక ముఖ్య సమాచారం అందుతుంది. **తుల** : హుందాగా మెలిగి అందరినీ ఆకట్టుకుంటారు. విద్యా సంస్థలోని వారికి ఒత్తిడి, తిప్పట అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు ప్రోత్సహం లభిస్తుంది. విదేశాల్లోని అభిమానుల క్షేమసమాచారం ఆందోళన కలిగిస్తుంది. విద్యార్థులకు ఒత్తిడి, విశ్రాంతి లోపం వంటి చికాకులు ఎదురవుతాయి. **వృశ్చికం** :కుటుంబీకులతో కలిసి విందు వినోదాల్లో పాల్గొంటారు. చెల్లింపులు, చెక్కుల జారీలో జాగ్రత్త. దంపతుల మధ్య అకారణకలహం, చికాకులు తలెత్తుతాయి.

## సిఆర్‌పిఎఫ్ అమరవీరులకు నివాళి



పెదగంట్యాడ : జమ్మూకశ్మీర్‌లోని పుల్వమా జిల్లాలో సిఆర్‌పిఎఫ్ జవాన్లపై జరిగిన ఉగ్రవాద దాడిని గాజువాకలోని పలు విద్యా సంస్థలు పూర్తిగా నిరసించాయి. గాజువాక ప్రధాన కూడలి వద్ద 61 వార్డ్ సనత్ నగర్ యూత్ ఆధ్వర్యంలో పలు విద్యా సంస్థలు మృతవీరులకు నివాళులర్పించాయి. విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడి లో 49మంది సీఆర్పీఎఫ్ జవాన్లకు శాంతి చేకూరాలని కాసేపు మౌనప్రదర్శన నిర్వహించారు. ఈ దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను తీవ్రంగా శిక్షించాలని, పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అమరవీరులను స్మరిస్తూ ఒక సైనికుడు అంటే త్యాగానికి నిదర్శనం అలాంటి వాళ్ళ త్యాగానికి ప్రతి దేశ పౌరుడు దేశ భక్తి చాటి చెప్పేలా సనత్ నగర్ నుండి గాజువాక జంక్షన్ వరకు పెద్ద ఎత్తున నిరసన చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్కూల్ విద్యార్థులు, టీచర్లు ,యువకులు ,మహిళలు పెద్దలు సుమారు 1000 మంది పాల్గొన్నారు.

## బతుకుల బాగు కోసమే... బీసీ డిక్లరేషన్
## వైయస్సార్ నేత మజ్జిశ్రీను



విజయనగరం: బి.సి.డిక్లరేషన్ వెనుకబడిన తరగతుల ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతుందని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) అన్నారు.మంగళవారం చీపురుపల్లి నియోజకవర్గంలోని పలువురు బూత్ కన్వీనర్లు, కమిటీల సభ్యులు, పార్టీనేతలు, కార్యకర్తలతో కలిసి మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం పార్లమెంటు పార్టీ అధ్యక్షులు బెల్లాన చంద్రశేఖర్, డిసి.ఎం.ఎస్ అధ్యక్షులు శిరువూరి వెంకటరమణరాజు, మార్క్‌ఫెడ్ డైరక్టరు కెవి సూర్యనారాయణరాజులుతో వందలాదిమంది గరివిడిలో గల బొత్స సత్యనారాయణ క్యాంపు కార్యాలయం నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి చీపురుపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంనకు చేరుకున్నారు.అచ్చట గల దివంగత ముఖ్యమంత్రి డా॥ వై.యస్.రాజశేఖరరెడ్డి ,మహాత్మా జ్యోతి బా పూలే, డా॥ అంబేద్కరు విగ్రహాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మజ్జి శ్రీనివాసరావు, బెల్లాన చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి వెనుకబడిన తరగతుల ప్రజల సంక్షేమం కొరకు ప్రకటించిన బి.సి.డిక్లరేషన్ అనాలోచితమైనది కాదు. రాజకీయ స్వార్ధకోసం ఆశించింది అంతకన్నా కాదన్నారు.ఆయన చేసిన 3600 కి॥మీ॥ సుదీర్ఘ పాదయాత్రలో బి.సి.సామాజిక వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకొని, ఒక అద్యయన కమిటీ ఏర్పాటుచేసి, అనుభవజ్ఞులైన బిసి నేతలు రూపొందించిన నివేదిక ఫలితంగా ప్రకటించినదే బి.సి.డిక్లరేషన్‌గా శ్రీనివాసరావు పేర్కొన్నారు. దేశచరిత్రలో ఏ రాజకీయ పార్టీ చేయని సాహసం జగన్‌మోహన్‌రెడ్డి చేశారన్నారు.దివంగత ముఖ్యమంత్రి డా॥ రాజశేఖర్‌రెడ్డి ఆలోచన నుండి పుట్టుకొచ్చిన విధానాలే జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తిగా తీసుకున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వలే దగా కోరు, మోసపూరిత ప్రకటనలు కాదన్నారు. రాజకీయ ప్రయోజనంతో బీసిలకు సంక్షేమానికి ఏడాదికి 10వేలు కోట్లు కేటా యించినట్లు పేర్కొన్న చంద్రబాబు బి.సి.లకు ఎంతవ్యయం చేసింది చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు.బి.సిలలో కులవృత్తులు వారికి అరకొర పనిముట్లు ఇచ్చి మోసగించిన చరిత్ర చంద్రబాబు దన్నారు. ఈ సామాజిక ప్రజలు కేవలం తనకు ఓటు బ్యాంకుగా చంద్రబాబు వాడుకున్నారు తప్ప వారిని ఉద్ధరించిన దేమి లేదని శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు.బి.సి.ల ఆర్థిక, సామాజిక పరిస్థితులు తెలుసుకొని వారిని అన్నిరంగాలలో ఉన్నతస్థితికి తేవాలన్నది జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనా విధానమన్నారు.ఈ కోణంలోనే వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ నామినేటెడ్ పదవులు, నామినేషన్ పనులలో బీ.సి.లకు యాబై శాతం రిజర్వేషను అమలు చేస్తామని చెప్పిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. ప్రతికార్యకర్త గ్రామాలలో ప్రజలకు మన జగనన్న ప్రకటించిన బి.సి.డిక్లరేషన్ వివరించాలన్నారు.ఉత్తరాంధ్ర బి.సి.నేతలు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, కొణతాల రామకృష్ణలను విమర్శించిన మాజీ కేంద్రమంత్రి , పార్లమెంటు సభ్యులు అశోక్‌గజపతిరాజు జిల్లాకు చేసిందేమిటో తనను ఎంపిగా గెలిపించిన ప్రజలకు తెలపాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.నాలుగేళ్లు కేంద్రమంత్రిగా పనిచేసిన తన శాఖకు సంభందించిన భోగాపురం ఎయిర్‌పోర్టుకు న్యాయం చేయలేదన్నారు. అట్టాడ రామకృష్ణలుతో పాటు మండల పార్టీ అధ్యక్షులు, బూత్ కమిటీ కన్వీనర్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.



గాజువాక : కూర్మన్న పాలెం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందారు. వివరాల లోకి వెళితే కూర్మన్నపాలెం సిగ్నల్ పాయింట్ వద్ద అనకాపల్లి వెల్లే బస్టాప్ ఎదురుగా వున్న ద్విచక్రవాహనంను ఫాల్కన్ మెరైన్ ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్‌కు చెందిన ట్రక్కు ఢీకొట్టింది. దీంతో బైక్ వున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న దువ్వాడ పోలీసులు హుటాహుటిన ఘనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కెజిహెచ్‌కు తరలించారు. మృతుని వివరాలు ఇంకా తెలియాల్సి వుంది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## వైభవంగా మాధవస్వామి తీర్ధం



పరవాడ: పరవాడ మండలము ముత్యాలమ్మ పాలెంలో గ్రామంలో మాదవస్వామితీర్ధం మంగళవారము అంగరంగ వైభవంగా జరిగింది. సోమవారము రాత్రి జాగారాలు చేసి మంగళవారము ఉదయం సముద్రస్నానాలు ఆచరించి అక్కడ వెలిసిన మాదవస్వామిని భక్తులుఅదికసంఖ్యలో పొల్గొని స్వామి వారినిదర్శించికున్నారు. భక్తులుతో ముత్యాలమ్మ పాలెం సముద్రతీరము కిక్కరించుకుపోయింది. ఈజాతర సందర్భంగా ఏర్పాటు చేసి నాపలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలును ఎంతగానో అకట్టుకున్నాయి. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరవాడ సిఐ పైడిపునాయుడు అద్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పన్ను చెల్లింపుదార్ల పెండింగ్ సమస్యల పరిష్కారంకై హామీ



**మున్సిపల్ కమిషనర్ శంకరరావును కలిసిన ట్రాన్స్‌పేయర్స్ అసోసియేషన్ ప్రతినిధులు**

నర్సీపట్నం : పన్ను చెల్లింపుదార్ల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానని నూతనంగా నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ హెచ్.శంకరరావు హామీ ఇచ్చారని ట్యాక్స్‌పేయర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.త్రిమూర్తుల రెడ్డి, కె.శివనారాయణరాజు తెలిపారు. మంగళవారం ట్యాక్స్‌పేయర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కమిషనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా త్రిమూర్తులు, శివనారాయణరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఏ విధమైన అపరాద రుసుం లేకుండా పన్నులు చెల్లించవచ్చని ఉత్తర్వులు జారీ చేసినందున పన్ను చెల్లింపుదార్లందరూ 2019 మార్చి 31లోగా ఇంటి పన్నులు చెల్లించాలని వారు కోరారు. పన్నులు మదింపులో గతంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దాలని, పన్నులు మదింపులో పున:సమీక్ష జరగాలని, ట్యాక్స్‌పేయర్స్ అసోసియేషన్, పురపాలక సంఘం మధ్య జరుగుతున్న న్యాయపోరాటం కొనసాగుతుందని ఆ విషయం కమిషనర్‌కు తెలిపామన్నారు.

### నోటీసు

**మహారాజశ్రీ భీమునిపట్నం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఒ.ఎస్.నెం.258/2006, ఇ.పి.19/2017, ఇ.ఎ.2/2018.**

**కూరాకుల కృష్ణ ...వాది/డి.హెచ్.ఆర్./పిటిషనర్**
**మరియు**
**విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌గారు మరియు ఇతరులు**
**...ప్రతివాదులు/రెస్పాండెంట్లు**

**టు**
**ఆర్.20: పోలిపల్లి పోలమ్మ D/o. లేటు గురుమూర్తి,**
**జగ్గారావు బ్రిడ్జిదరి, అక్కయ్యపాలెం, విశాఖపట్నం.**

పై నెంబరు అమలులో 12వ రెస్పాండెంటు అయిన శీలతాతయ్య కుమారుడు గురుమూర్తి కాలం చేసినందున అతని వారసురాలుగా మిమ్మలని చేర్చమని కోరుతూ డి.హెచ్.ఆర్. పిటిషను దాఖలు చేసినందున **2019 సం. ఫిబ్రవరి నెల 28వతేదీన పగలు ఉ.10.30 ని.లకు** స్వయంగా గాని, మీ న్యాయవాది ద్వారా గాని పై తెల్పిన కోర్టులో హాజరు అయ్యేటట్లు మీ వాదనను దాఖలు చేసుకోవలసినదిగా కోర్టు ఆర్డరు ప్రకారం ఈ నోటీసు జారీ చెయ్యటము అయినది.

**చీమలపాటి శ్రీరామమూర్తి**
**ఎమ్.ఎస్.గౌతమ్**
**న్యాయవాదులు**
తేది: 20-02-2019 **భీమునిపట్నం.**
**సెల్ నెం: 9949387480**

వై.యస్.ఆర్.సి.పి యువజన విభాగం మరియు విద్యార్థి విభాగంఆధ్వర్యంలో

## భారత జవాన్లకు నివాళి




భీమునిపట్నం : జమ్మూ కాశ్మీర్ పుల్వామా లో జరిగిన ఉగ్రవాదుల దాడిలో వీరమరణం పొందిన భారత జవాన్లకు వై.యస్.ఆర్.సి.పి యువజన విభాగం మరియు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నివాళ్ళుర్పించారు. విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రాంభుక్త.ప్రభాకర్ నాయుడు,,విద్యార్థి విభాగం భీమిలి ఇన్చార్జ్ కొయ్య. రామక్రిష్ణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ తగరపువలస సెంటర్ లో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత జవాన్లపై ఉగ్రవాదులు చేసిన దాడి పిరికిపంద చర్య అని , ఎదురుగా ఢీకొనలేక దొంగదెబ్బ కొట్టారని ఇలాంటి వారిపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. వీరమరణం పొందిన జవాన్లకు ఆత్మ శాంతి చేకూరాలని, వారి కుటుంబాలను అన్ని విదాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి కుమార్ పృథ్వీరాజ్ శ్రీను సాయి రాధా తేజ, శంకర్, సంతోష్. శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# 70 వ రోజుకు చేరిన దీక్షలు



అనకాపల్లి : మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు మంగళవారం నాటికి 70 వ రోజుకు చేరు కున్నాయి.

ఈ సందర్భంగా జన సైనికులు షేక్ ఉమర్, రాజనాల శ్రీకాంత్, కోరుకొండ జగదీష్ మాట్లా డుతూ రైతులకు న్యాయం చేసే విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలని డిమాండ్ చేశారు. అంత వరకు సీతారాం ఆధ్వర్యంలో తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు కుండల లోవరాజు, ఉరుకూటి అప్పారావు, భరణికాన ముత్యాలు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం నేరుగా రైతుల ఖాతాల్లోకి

## ఎమ్మెల్యే బండారు



సబ్బవరం : అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభమైందని, ఇక నేరుగా రైతుల ఖాతాల్లోకే జమ అవుతుందని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు.మండల కేంద్రంలో మూడు రోడ్లకూడలిలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మంగళవారం రైతు రథంపై అదే ఎడ్లబండ్లపై అన్నదాత సుఖీభవ పథకం పై మాట్లాడారు. ఎన్నికల కోడ్ వస్తుండడంపై ముందుగా రైతుల ఖాతాల్లోకి ఒక వెయ్యిరూపాయలు ప్రభుత్వం వేసిందన్నారు. వ్యవసాయ పెట్టుబడుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 10వేల రూపాయలకు గాను, ముందుగా వెయ్యి రూపాయలు రైతుల ఖాతాల్లోకి వేస్తున్నామన్నారు. 5 ఎకరాలపై బడిన వారికి ఈ పథకం వర్తిస్తుందన్నారు.

కౌలు రైతులకు కూడా వర్తిస్తుందని, డ్వాక్రా మహిళలకు పదివేల రూపాయలు మూడు దపాలుగా ప్రభుత్వం ఇస్తుందన్నారు.రైతు ఋణమాఫీ చేసాము, డ్వాక్రా ఋణమాఫీ చేసాము, గ్రామాల్లో సిసి రోడ్లు వేయించామన్నారు. అనే క సంక్షేమ పథకాలు అమలు ప్రజల కోసం చేసామన్నారు.ఈ పథకాలన్నింటిని చూసి జగన్‌కు మైండ్‌బ్లాక్ అయ్యిందన్నారు.ఈ కార్యక్రమంలో మిడతాడ మహలక్ష్మినాయుడు, గండి దేముడు, గండి ముత్యాలనాయుడు, శరగడం శంకర్రావు, కె రాజు, కె శ్రీను, కొత్తూరు గెడ్డప్ప,గవర అప్పారావు, రేషిపూడి రమణ, మడ్డు సూర్యనారాయణ,పల్లా తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 1 నుంచి ఆంధ్రా ఫుడ్ ఫెస్టివల్




విశాఖపట్నం: మార్చి 1 నుంచి 3వతేదీ వరకూ నగరంలో ఆంధ్రా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్పార్టన్స్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ ఉత్సవాల వివరాలను తెలిపేందుకు బీచ్‌రోడ్డులోని సీ గ్రీన్ హోటల్‌లో మంగళవారం విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా కేర్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ హృద్రోగ నిపుణుడు డా.పీవీ సత్యన్నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలంటే మనం తీసుకునే ఆహారమే కీలకమన్నారు. ప్రస్తుతం అన్ని రోగాలకు ఆహారమే కీలకమన్నారు. అటువంటి ఆహారంపై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి అని అన్నారు. ఎంతో రుచికరమైన ఆంధ్రా వంటకాలను ఒకే చోట 80 స్టాల్‌నుఏర్పాటు చేయడంతో ఆహార ప్రియులకు ఎంతగానో ఆకట్టుకుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం స్పార్టన్స్ రీజనల్ డైరెక్టర్ జ్యోతిర్మయి మాట్లాడుతూ మార్చి 1వతేదీ నుంచి 3వ తేదీ వరకు మూడు రోజులపాటు ఎంవీపీ కాలనీలోని ఏఎస్.రాజా మైదానంలో ఈ ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి భోజన ప్రియులు వచ్చి జయప్రదం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. విలేకర్ల సమావేశంలో వైద్యుడు క్రాంతిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రమ్మ జాతర గోడపత్రిక ఆవిష్కరణ

ముఖ్య అతిథిగా ఎంపీపీ మాసవరపు హాజరు



పరవాడ : పరవాడమండలము చీపురుపల్లి గ్రామంలో వెలసిన రామచంద్రమ్మతల్లి జాతరనుఈనెల24నుండిమూడురోజులు పాటునిర్వహించునున్నారు.ఈకార్యక్రమానికినంబందించి గోడపత్రికను మంగళవారముస్థానికఎంపిపి మాసవరపు అప్పల నాయుడు ముఖ్యఅతిథిగాహజరైఅయనచేతులుమీదగా ఈ గోడపత్రికనుఅవిష్కరించారు. అనంతరము అయనమాట్లడుతూ ప్రతిఏడాదిలాగే ఈ ఏడాదికూడా ఈరామచంద్రమ్మతల్లి పండగను అంగరంగ వైభవంగా3రోజులుపాటు నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి సంబంధించి బారీఎత్తునఏర్పాట్లు చేసామని ఈసందర్భంగా అయనఅన్నారు.ఈకార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కూండ్రపుశ్రీను, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులకే టికెట్ కేటాయించాలి

### కన్వీనర్ ప్రభాకర్

ఎస్.రాయవరం : పాయకరావుపేట నియోజక వర్గ ఎమ్మెల్యే టికెట్‌ను అన్ని పార్టీలు స్థానికులకే కేటాయించాలని దళిత ఐక్యవేదిక కన్వీనర్ జెవి ప్రభాకర్ అన్నారు. అడ్డురోడ్డులో దళిత ఐక్యవేదిక సభ్యులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 60 ఏళ్లగా పాయకరావుపేట ఎస్‌సి నియోజకవర్గంగా వుండగా, కేవలం మూడు దఫాలు మాత్రమే స్థానిక అభ్యర్థులకు అవకాశమిచ్చారన్నారు. మిగిలిన అన్నిసార్లు స్థానికేతరులకే ఇచ్చారని తెలిపారు. నక్కపల్లిలో డిగ్రీ కళాశాల, ఆస్పత్రిని ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ కలగానే మిగిలిందన్నారు. స్థానికులకే ఎమ్మెల్యే సీటు కేటాయించాలని అన్ని పార్టీలకు లక్ష సంతకాలతో కూడిన వినతలు పంపేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. దళితులు, ఆదివాసీలకు ప్రత్యేక మేనిపెస్టో విడుదల చేయాలని సూచించారు. ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి బి.వెంకటరావు, అంబేద్కర్ మిషన్ చైర్మన్ టి.కల్యాణరావు, ఎబిడిహెచ్ సంఘం సభ్యులు శ్రీనివాసరావు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొర్ని రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన జనసైనికుడికి సీతారాం పరామర్శ



అనకాపల్లి : పట్టణంలో పార్లమెంటు కమిటీ పర్యటన సందర్భంగా స్వాగత ఏర్పాట్లు చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు గాయపడి చేయి విరిగిపోయినది జనసేన కార్యకర్త సిహెచ్. దుర్గారావును జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం మంగళవారం పరామర్శించారు. అతని వైద్య ఖర్చులకు భరోసా ఇచ్చారు. ఎలాంటి అవసరం వచ్చినా జనసేన పార్టీ తరపున తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

---

**IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**

**O.S.606/2018**

**Between :**
**State Bank of India,**
**Retail Assets Central Processing Centre-II,**
**Visakhapatnam,being rep. by its Manager**
**Sri N.V.V. Satyanarayana ...Plaintiff**
**And**
**Ms. G.S.J. Sailaja ...Defendant**

**NOTICE**

**To, DEFENDANT:**
**Ms. G.S.J. Sailaja, D/o. G.M.M.Ramalinga Swamy, Hindu, aged about 43 years, working as Associate Professor, Dadi Institute of Engineering & Technology Gavarapalem, Anakapalli, Visakhapatnam District and Residing at : D.No.38-34-7, Plot No.9, F.C.I. Colony, Marripalem, Visakhapatnam- 530009.**

Please take notice that the above suit filed by the plaintiff Bank against you for recovery of suit amount of **Rs.2,92,608/-**. No. of times your summons returned to the Hon'ble Court. Then the Hon'ble Court was pleased to ordered notice to you through this publication. Therefore you are hereby summoned to appear before the Hon'ble Court in person or through a Pleader duly instructed on **06-03-2019 A.M** if you failed to appear before the Hon'ble Court on that day the matter will be heard in your absence and necessary orders will be pronounced, against you.

**B. JAYAVARDHAN,**
**Advocate & Notary**
**Visakhapatnam.**
**Cell: 9440590258**

---

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**

**Dispute.No.142/2018**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd,**
**Narsipatnam Branch, Visakhapatnam ... Disputant**
**AND**
**Sri. K.Nagabhushanam & Others ...Opponents**
**OP-2 : Killo Ramesh, S/o Rothone, Hindu, Aged 36 years, R/o. Darapalli (Village), Munchingiput (Mandal), Visakhapatnam (District)-531040.**
**OP-5 : Pangi Eswaramma, W/o. M.Anil Kumar, D/o. Kondayya, Hindu, Aged 37 years, R/o. Chivikuchinta (Village), Pedaguda (Post), Munchingiput (Mandal), Visakhapatnam (District) -531040.**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs, and the Honourable Court order notice to you through this publication. Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **14-03-2019 at 11.00 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date : 14-03-2019**

**Sri. A.VENKATESWARA RAO,**
**& Sri.P.SATYANARAYANA,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

---

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**

**Dispute.No.135/2018**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd,**
**Gopalapatnam Branch, Visakhapatnam ... Disputant**
**AND**
**Sri. P.Ravi Shankar& Others ...Opponents**
**OP-4 : Kadagala Kanna Vara Prasad Babu, S/o. Tata Rao, Hindu, Aged 45 years, R/o. D.No.13-2-818, Tirumala Enclave-3, Ranajogipeta, Near Zilla Parishad, Maharanipeta, Visakhapatam-530002.**
**OP-5 : Battina Bharathi, W/o.Trinadh Rao, Hindu, Aged 45 years, R/o.D.No.11-152-10, Nagendra Colony, Chinamushidiwada, Pendurthy, Visakhapatnam-530051.**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs, and the Honourable Court order notice to you through this publication. Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **14-03-2019 at 11.00 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date : 14-03-2019**

**Sri. A.VENKATESWARA RAO,**
**& Sri.P.SATYANARAYANA,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

---

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**

**Dispute.No.90/2018**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd,**
**Gopalapatnam Branch, Visakhapatnam ... Disputant**
**AND**
**Sri. S.Sriramulu & Others ...Opponents**
**OP-3 : Killo Venkata Narayana, S/o. Raju, Hindu, Aged 44 years, R/o.C/o.Konapuram (Village & Post), Ananthagiri (Mandal), Visakhapatnam (Dist).**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs, and the Honourable Court order notice to you through this publication. Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **14-03-2019 at 11.00 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date : 14-03-2019**

**Sri. A.VENKATESWARA RAO,**
**& Sri.P.SATYANARAYANA,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

# దొన్నుదొరతోనే మన్యం అభివృద్ధి



అరకులోయ : మన్యం ప్రాంతం అభివృధి చెందాలంటే రాబోయే ఎన్నికల్లో దొన్నుదొర శాసనసభ్యులుగా అయితే తప్ప అరకులోయ మన్యం అభివృధి చెందుతుంది అని అరకులోయ ఆరు మండలాల మారుమూల పల్లె, పట్టణ, ప్రజలు అంటున్నారు. ఇప్పటికే అరకులోయ మన్యం ప్రాంతంలో ఎంతో మంది ఎం.ఎల్.ఎ లు వచారు ఎం.పి. లు, మంత్రులు వచారు కాని మన్యం విశాఖ మన్యం ప్రాంతం ఎక్కడ అభివృధి చెందలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని అరకులోయ నియోజక వర్గం ప్రాంతం నుండి ప్రతి స్తానికుడు ప్రతి గిరిజనుడు అంటున్నారు. ఎందుకంటే దొన్నుదొర చాల పేద కుటుంబం నుండి వచిన వారు గిరిజనుల బాద సాదా ఆయనకే బాగ తెలుసు కాబట్టి ఆయనే ఈ సారి శాసనసభ్యులు అయితే విశాఖ మన్యం ప్రాంతం తప్పకుండ అభివృధి చెందుతుంది. అభివృధి చేస్తాడు అని గిరిజనులు అంటున్నారు. నేటికి విశాఖ మన్యం ప్రాంతంలో అభివృధికి దూరంగ ఎన్నో గ్రామాలు ఉన్నాయి. లక్షల సంఖ్యలో నిరుద్యోగులు ఉన్నారు. కాబట్టి వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టి నుండి దొన్నుదొర శాసనసభ్యులు అయ్యి గిరిజన గ్రామాలు, పేద గిరిజన ప్రజల కన్నీళ్ళు తుడుస్తాడని అరకులోయ నియోజక వర్గ గిరిజన ప్రజలు ఎదురు చూస్తున్నామని అంటున్నారు.

# రాష్ట్ర హెూదాతోనే సమస్యలు పరిష్కారం

యానాం: భారత దేశానికి స్వాతంత్రం సిద్ధించి 70 ఏళ్ళు దాటినా పుదుచ్చేరి, ఢిల్లీ వంటి కేంద్ర పాలిత ప్రాంతాలకు స్వాతంత్రం రాలేదని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద కేజ్రివాల్ అన్నారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవరన్నర్ కిరణ్‌బేడి ఏకపక్ష ధోరణికి నిరసనగా ముఖ్యమంత్రి వి. నారాయణసామి, మంత్రి వర్గ సభ్యులు ఎమ్మెల్యేలు రాజనీవస్ ఎదుట చేపట్టిన ధర్నాకు కేజ్రివాల్ తన సంఘీభావన తెలిపారు. నారాయణసామి బృందాన్ని కలిసిన అనంతరం లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి వైఖరిని ఆయన తూర్పర బాట్టారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు సమాధానం చెప్పవలసి ఉందని వారి చేసిన డిమాండ్లను గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లు పరిష్కరించాలన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి చెప్పినట్లుగా పుదుచ్చేరి, ఢిల్లీ గవర్నర్లు ఆడుతున్నారని ప్రతి అభివృద్ధి పనికి వారు అడ్డు తగులతూ ప్రభుత్వాలను వేధిస్తున్నారన్నారు. ఈ సమస్యలనిటికీ రాష్ట్ర హెూదా ఒక్కటే పరిష్కారం అన్నారు. గత ఎన్నికలలో కిరణ్‌బేడి ఢిల్లీలో ఓటమిపాలైందని ఓడిపోయిన నేత పుదుచ్చేరిలో అధికారం చెలాయిస్తుంటే ప్రజల ఓటుతో గెలిచిన ఎమ్మెల్యేలు మాత్రం అగచాట్లు పాలవుతున్నారన్నారు. ఈ సభలో సిఎం నారాయణసామి, మంత్రులు ఎ నమశ్శివాయం, మల్లాడి క్రిష్ణారావు, షాజ్‌హాన్, కందసామి, కమల్‌కన్నన్, ఎమ్మెల్యేలు గవర్నర్ వైఖరిపై మాట్లాడారు.

# బంగారు దొంగ పట్టివేత



పరవాడ: జివిఎంసి 56వ వార్డు లంకెలపాలెం రామాలయం వీదిలోగల జయతి సూర్యకుమారి ఇంట్లో ఈ నెల 6వ తేదినా ఐదున్నార తులాలు బంగారము చోరికి గురైంది. అమె ఇచ్చిన పిర్యాదు మేరకు పరవాడ క్రైం ఏఎస్ ఐ బొడ్డు ఎర్రినాయుడు అద్వర్యంలో కేసునమోదు చేసిదర్యాప్తుచేసారు.ఈకేసును క్రైంఎడిసిపి సురేష్ బాబు సమక్షంలో సౌత్ జోన్ క్రైంసిఐ అవతారము అద్వర్యంలో పరవాడ ఎ ఎస్ ఐ బి.వై.నాయుడు కేసునుచేదించి నిందితురాలును పట్టుకున్నారు. మంగళవారము గాజువాక పోలీసుస్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేఖర్లు సమావేశంలో పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారము నిందుతురాలు వయస్సు ఇరవైఒక సంవత్సరాలు, ఒక ప్రవేట్ కంపెనీలో పనిచేస్తుంది అని, ఒక్కనల్లపుసలు, పుస్తలుతాడు మెత్తము మీద ఐదున్నర తులాలు దొంగిలించిందని ఈ కేసును పరవాడ పోలీసులు చేదించి నిందితురాలును పట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అర్.వై.నాయుడు, శేఖర్, రాజేష్ తథితర్లు పాల్గొన్నారు.

### హెచ్.వై.దొర అక్రమాలపై

# సమగ్ర విచారణ జరపాలి

విశాఖపట్నం: కవర్డ్ కండక్టర్ల టెండర్ల కొనుగోళ్ళలో, పనుల్లో భారీ ఆక్రమాలు జరిగాయని ట్రాన్స్‌కో విజిలెన్స్ అధికారులు నిగ్గు తెల్చారు. ఈ అక్రమాలకు సూత్రధారి ఈపిడిసిఎల్ సిఎండి హెచ్.వై.దొర అని కూడా ప్రాథమికంగా తేలింది. తక్షణం హెచ్.వై.దొరతో పాటు అక్రమాలకు సంబంధం ఉన్న వారందరి పై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) గ్రేటర్ విశాఖ నగర కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఈ అక్రమాల్లో కేవలం అధికారులే కాదు అధికార పార్టీకి చెందిన బడా నాయకులు కూడా ఉంటారని సిపిఎం పార్టీ భావిస్తున్నది.

గత రెండేళ్ళ నుండి ఈపిడిసిఎల్ పరిధిలో భారీ అక్రమాలు జరుగుతున్నాయని అనేక వార్తలు వస్తున్న ప్రభుత్వం ఉద్దేశ్య పూర్యకంగా విస్మరించింది. తిరిగి ఇటీవల హెచ్.వై.దొరకు సిఎండిగా కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పుడు విశాఖ నగరంలో 700కోట్లు విలువగల భూగర్భ విద్యుత్ కేబుల్ పనులు కూడా జరుగుచున్నాయి. ఈ పనులు వినియోగిస్తున్న విద్యుత్ కేబుళ్ళు నాసిరకంగా ఉన్నాయని, ప్రమాణాలు ఉల్లంఘిస్తున్నారనే వార్తలు కూడా వస్తున్నాయి. ఇటీవల విజిలెన్స్ వారి తనిఖీల్లో కూడా ఇది బయటపడింది. ఈ అక్రమాలన్ని రాష్ట్ర ప్రభుత్వ కనుసన్నల్లోనే జరుగుతున్నది. ఈ మొత్తం అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎం) పార్టీ డిమాండ్ చేస్తున్నది.

# ఉద్యమ నేతల సేవలు మరువలేనివి

తాళ్ళరేవు: అసంఘటిత కార్మికులను ఐక్యతచేసి వారి హక్కులకోసం పోరాటాలు చేసిన అమరవీరుల త్యాగాలను మరువరాదని ప్రజా సంఘాల ఐక్యవేధిక కన్వీనర్ టి, ఈశ్వరరావు అన్నారు. మండలంలోని సీతారాంపురంలో కార్మిక నేతలు బాలాజీ దాస్, బిబి నాయుడు వర్ధంతి కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో జరిగింది. తొలత వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కార్మిక వర్గంలో ఐక్యత తీసుకొని వచ్చే హక్కుల సాధనలో కీలక పాత్ర పోషించారన్నారు. వారి సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి దుర్గాప్రసాద్, కె. అరుణ, జి. పార్వతి, సత్యవతి, వెంకటేశ్వరరావు, ఎన్ సత్యనారాయణ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# చీరలమామిడివలసలో నీటి ఎద్దడి

అరకులోయ : మండలంలో గల పద్మపురం పంచాయతీ చీరలమామిడివలస గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రతగా ఉందని గ్రామస్తులు చాల ఆవేదన పడుతున్నారు మంచినీరు దొరక్క పొలంలో గల బురద నీరే శరణ్యం అని అంటున్నారు ఈ బురద నీరు త్రాగటం వల్ల అనేకమైన రోగాల బారిన పడుతున్నామని అంటున్నారు.అధికారులు దృష్టి సారించి గ్రామం లో గల ఊట నుయ్యి చేతి పంపులు వెంటనే మరమ్మత్తులు చేయించాలని సి.పి.ఎం రాష్ట్ర కమిటి కిల్లో.సురేంద్ర పంచాయతీ నాయకులు జె.భగత్ రం,కె.మహేష్ లకు తెలిపారు.

# 35 వార్డులో వైకాపా నాయకులు పర్యటన



విశాఖపట్నం: మంగళవారం ఉదయం 35 వార్డు కస్తూరి నగర్ -1, కొండవాలు ప్రాంతాలలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పర్యటించారు. స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 35 వార్డు అధ్యక్షులు కటుమూరి సతీష్, పామోటి బాబ్జీ, సేనాపతి అప్పారావు, వై.సిద్దార్థ రాజు, కె.చిన్నా. బి.గోవింద్, యస్.ఎ.స్వామి, వి.రాంబాబు, జి.కృపా, సరోజిని, యస్.బుల్లి బాబు, సిద్ధి వినాయక సేవా సంగం నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్ లో నెం 1 సింహాచలం దేవస్థానం

సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఖాతాలో మరోఅవార్డు చేరబోతుంది. దేవస్థానం చేపడుతున్న వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్‌లో చేపట్టిన మరియు నిర్వహిస్తున్న విధి విధానాలకుగాను జాతీయ స్థాయిలో నెం1 స్థానాన్ని కైవశం చేసుకుంది. ఇందుకు సంబంధించిన అవార్డును ఈ నెల 25 వ తేదీన రాజధాని ఢిల్లీలో సింహాచలం దేవస్థానం ఈ.ఓ. కె .రామచంద్రమోహన్ ఈ అవార్డు అందుకోనున్నారు. సింహాచలం దేవస్థానం నెం 1 స్థానం కైవసం చేసుకోవడంతో ఆలయాధికారులు ఇతర సిబ్బంది హర్షం వ్యక్తంచేశారు.

# 39వార్డులో రావాలి జగన్ కావాలి జగన్



విశాఖపట్నం: మంగళవారం 39 వార్డ్ 237 బూతులో రావాలీ జగన్ కావలి జగన్ కార్యక్రమం లో వార్డ్ మహిళా ప్రెసిడెంటు పీ.సునీత నార్త్ మహిళ ప్రెసిడెంటు సాడీ పద్మ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి వైస్సార్ కాంగ్రెస్ ప్రవేశ పుట్టబోయే నవరత్నాలు గురించి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వై కాపా మహిళా నాయకులు దమయంతి, సుహాసినీ, సోనీ,రమణమ,పద్మ, ఈశ్వరీ, సరోజిని, రాజేశ్వరి, కార్యక్రమంలో పాల్గొన్నారు...

# విద్యార్థులు తల్లిదండ్రులను దైవంగా భావించాలి



ములగాడ: ప్రతి విద్యార్థి తన తల్లిదండ్రులను దైవంగా భావించాలని నైతిక విలువలో అది తొలిమెట్టుని ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి నగేష్ కుమార్ అన్నారు స్థానిక రామకృష్ణాపురం సెంట్ ఆన్స్ డిగ్రీ కళాశాల మరియు జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం ఫేర్వెల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నైతిక విలువలతో కూడిన చదువు జీవితానికి వెలుగును ప్రసాదిస్తుందని అటువంటి విద్యను అందించడంలో ఈ మిషనరీ కళాశాలలు ముందుఉన్నాయని అన్నారు. అనంతరం చదువులతో పాటు ఆటల్లో సేవా కార్యక్రమాల్లో విద్యార్థులకు బహుమతులు ఇదేవిధంగా విద్యార్థులు పలు సంస్కృత కార్యక్రమాల్లో చక్కని ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం చర్చి ఫాదర్ ప్రకాష్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమ ఎకనామిక్ కోఆర్డినేటర్ సిస్టర్ గేసల్లా సీనియర్ సిస్టర్ జయశీల జాతీయ సేవ పథకం పోగ్రామ్ అధికారి ఈ పి భాగ్యలక్ష్మి సీనియర్ ప్రోగ్రాం అధికారి అనసూయాదేవి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వత్తిడి, ఆకర్షణలకు గురికావద్దు

యానాం: ఉన్నత వ్యక్తిత్వంతోనే పురోగతి సాధించవచ్చని ప్రతి విద్యార్థి తన వ్యక్తీత్వాన్ని కాపాడుకుంటూ ఎలాంటి వత్తిడి ఆకర్షణలకు గురికాకుండా ముందుకు సాగినప్పుడే జీవితంలో అనుకున్నది సాధించగలగుతారని విశాఖపట్నంకు చెందిన వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ ఎం. సీతారామకృష్ణారావు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పాలిటెక్నిక్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్క విద్యార్థి తమ బలాలు బలహీనతలు ముందుగానే గుర్తించి తగిన ప్రణాళిక రూపొందించుకొని చదివితే విజయం ఖచ్చితంగా వస్తుందన్నారు. జీవితంలో ఎదగటానికి అడ్డదారులు ఏమీ ఉండవని కష్టపడి లక్ష్యాన్ని చేరుకోవలసి ఉంటుందన్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా మెట్టకూరు గ్రామంలో ప్లాస్టిక్ నిషేధం గూర్చి ప్రజలకు అవగాహన కల్పించేందుకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. పోలన్, ఉమా ఎడ్యుకేషనల్ సొసైటీ సలహాదారుడు నున్నా రామకృష్ణారావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చింతపల్లి కృష్ణసుధాకర్, ప్రోగ్రాంఆఫీసర్ వి. లక్ష్మీపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

# పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణలో భక్తులు




అన్నవరం: తూ.గో.జిల్లా కోరిన కోర్కెలు తీర్చే భక్త వరదుడు అన్నవరం సత్యదేవుడు అటువంటి సత్యదేవుని రత్నగిరి సత్యగిరి కొండల చుట్టు శ్రీ గిరి ప్రదక్షిణలు. వివరాల్లోకి వెళితే రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారు మాఘ పౌర్ణమి సందర్భంగా అన్నవరంలో పలువురు గ్రామస్థులు గత కార్తీక పౌర్ణమి రోజున సత్యనారాయణ స్వామి వారి రత్నగిరి సత్యగిరి చుట్టూ గిరి ప్రదక్షిణ కార్యక్రమాలు ప్రారంభం చేశారు. అప్పటినుండి ఇప్పటి వరకు ప్రతి పౌర్ణమికి చెయ్యాలి అని నిశ్చయించుకున్నారు. అన్నవరం సత్యదేవుని గిరిప్రదక్షిణ రోడ్ సుమారుగా ఏడు నుండి ఎనిమిది కిలోమీటర్లు ఉంటుంది. గ్రామస్థులు మాఘ పౌర్ణమి రోజున గ్రామస్తులు , భక్తులు అధిక సంఖ్యలో సత్యనారాయణ స్వామివారి నామస్మరణ చేస్తూ ప్రదక్షిణలు చేశారు. ఈ కార్యక్రమం భక్తులకు అన్నవరం గ్రామ వాసులు లాస్య మెడికల్స్ వారు అందరికి మార్గ మధ్యస్తంలో గ్లూకోస్ ఎర్పాటు చేశారు. ఈ కార్యక్రమశీ పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ మేము ప్రారంభం చేసిన ఈ ప్రదక్షిణా కార్యక్రమం ప్రతి పౌర్ణమి కి జరగాలని అలాగే భక్తులు కూడా పెరిగేందుకు దేవస్థానం సిబ్బంది వారు కూడా కృషి చెయ్యాలని మార్గంలో ప్రదక్షిణ చేస్తున్న భక్తులకు దాహశాంతి కోసం తగు ఎర్పాట్లు చెయ్యాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో అన్నవరం గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# నిరుపేదల వైద్యానికి ఆర్థిక సహాయం

### దక్షిణ టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



విశాఖపట్నం: కిడ్నీ పాడైన నిరుపేద వైద్యానికి.. సిఎం సహాయనిధి ద్వారా సాయం అందించారు ఎమ్మెల్యే వాసుపల్లి. అలాగే గుండె సమస్యతో బాధపడుతున్న మహిళ ఆసుపత్రి ఖర్చులకు చేయూత రూ.85 చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో నిరుపే దలకు కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తుందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ భరోసా అందిస్తున్నారు. మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రోగులకు వారి వైద్యం, ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు.. నిరుపేద కుటుంబాల్లో.. ఎవరైనా అనారోగ్యం బారిన పడితే.. వారికి అండగా ఉండి ఆదుకుంటామన్నారు. విశాఖ దక్షిణం, 29వ వార్డుకు చెందిన.. బాలిన మాణిక్యం కిడ్నీ వ్యాధితో మంచానపడ్డారు. ఆసుపత్రి ఖర్చులకు డబ్బుల్లేక తీవ్ర వేదనలో కుమిలిపోయారు. 44వ వార్డుకు చెందిన మాదాపు సత్యవతి అనే నిరుపేద మహిళ గుండె, కిడ్నీ రెండు వ్యాధికి గురయ్యాయి. వైద్యం చేయించుకొనే స్తోమతలేక తీవ్ర విచారంలో మునిగిపోయింది. ఈ రెండు నిరుపేద కటుంబాల దయనీయ పరిస్థితి గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వారికి అండగా నిలిచారు. సీఎం సహాయనిధి నుంచి ఒకరికి రూ.40 వేలు, మరొకరికి రూ.45 వేలు మంజూరు చేశారు. దీనికి సంబంధించిన చెక్కులను మంగళవారం 15వ వార్డులో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ..

నిరుపేద కటుంబాల్లో ఎవరైనా అనారోగ్యంతో మంచాన పడితే.. వెంటనే తన దృష్టికి తీసుకురావాని కోరారు. అత్యవసర సమయాల్లో వెంటనే పోన్ చేసి విషయం తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రి, మందులు అన్నీ ఖర్చులు తామే చూసుకుంటామని భరోసా ఇచ్చారు. ఆరోగ్యం దెబ్బతిన్నప్పుడు దగ్గర్లో ఉన్న మంచి ఆసుపత్రుల్లో చేరాలని సూచించారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి అల్లూరి సత్యనారా యణరెడ్డి, నున్న నాగేంధ్ర, ఇరోతి చినకుమార్, లక్ష్మీ శివప్రసాద్, రమేష్, రాంకుమార్, కోటీశ్వరరావు, కోటీశ్వరరెడ్డి , జన్మభూమి కమిటీ సభ్యులు, జిఎంసి అధికారులు తదితరులు హాజరయ్యారు.

# ప్రజల సంక్షేమం - అభివృద్ధి మా లక్ష్యం

## ఆదరించారు - ఆశీర్వదించండి

### - చినరాజప్ప



పెద్దాపురం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సంక్షేమం - అభివృద్ధిని లక్ష్యంగా గత 5 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేయడం జరిగిందని ఈ నేపథ్యంలో పెద్దాపురం పట్టణంలోను, నియోజకవర్గంలోను సుమారు రూ. 600 కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేయబడినవని ఉపముఖ్యమంత్రి చినరాజప్ప అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన మెప్మా మహిళల శిక్షణా శిబిరం వద్ద జరిగిన కార్యక్రమంలో చినరాజప్ప ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వతంత్రంగా జీవించడానికి అనేక పథకాలు అమలుచేయడం జరిగిందన్నారు. అదే విధంగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభించి పూర్తిచేయడం జరిగిందన్నారు. పెద్దాపురం నియోజకవర్గ ప్రజలు నన్ను ఒక సోదరుడిగా, తమ కుటుంబ సభ్యుడిగా ఆదరించారని, త్వరలో రానున్న సాధారణ ఎన్నికలలో మరల ఆశీర్వదించి గెలిపిచాలని ఆయన కోరారు. మంత్రి ప్రసంగానికి మహిళలు పెద్దఎత్తున కరతాళధ్వనులు చేయడం అందర్ని ఆశ్చర్యపరిచింది.

దీనికి ముందు మంత్రి తన క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి సమన్వయ కార్యకర్త ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యే విధంగా కృషిచేసి పార్టీ గెలుపుకు కృషిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు, రంధి సత్యనారాయణ, వైస్ చైర్మన్ కురుపూరి రాజు, చైర్మన్ రాజా సూరిబాబు రాజు, తాళాబత్తులసాయి, బేదంపూడి సత్తిబాబు, మునిసిపల్ కమీషనర్ శేషాద్రి, మెప్మా కార్యకర్తలు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానమే ప్రపంచంలో విలువైన సంపద

### ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్

ఏ.యూ.: ప్రపంచంలో విజ్ఞానమే విలువైన సంపదగా నిలుస్తుందని ఆంధ్రాయూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్ అన్నారు. వర్సిటీలోని డాక్టర్ వైవిఎస్.మూర్తి ఆడిటోరియంలో మంగళవారం ఉదయం శ్రీ సంజీవిని మెడికల్ అండ్ ఐఐటి అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య నిరంజన్ పాల్గొని ప్రసంగించారు. విద్యార్థుల ప్రగతిలో ఇంటర్మీడియట్ స్థాయి ఎంతో సమున్నతమైందన్నారు. సబ్జెక్టుపై పట్టు సాధించి అంకిత భావంతో చదువుకుంటే విద్యార్థులు ఆశించిన లక్ష్యాలు సాధించవచ్చన్నారు.

ఆంధ్రాయూనివర్సిటీ పూర్వ రెక్టార్, రిజిస్ట్రార్ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి గౌరవ అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడాలనుకునే విద్యార్థులకు నిజమైన లక్ష్యాలను నిర్ణయించుకుని దానికి అనుగుణంగా విషయ నిపుణత కలిగి ఉండాలన్నారు. శ్రీ సంజీవిని మెడికల్ అండ్ ఐఐటి అకాడమీ చైర్మన్ సిహెచ్.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ తమ అకాడమీలో అత్యున్నత బోధన, అవస్థాపనా సౌకర్యాలు ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతిలో భాగస్వామ్యం అవుతున్నట్టు చెప్పారు. విద్యార్థులకు ఒత్తిడిలేని చదువు అందించడమే తమకళాశాల మొదటి ప్రాధాన్యత అని తెలిపారు. అకాడమీ అకడమిక్ డీన్ ఎస్.హనుమారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యం వెలికితీసి వారి భవితకు బంగారు బాటలు వేస్తున్నట్టు చెప్పారు.




ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది ప్రతిష్ట, పి.శ్రీనివాసరావు, జి.నరసింహమూర్తి, సూర్యప్రకాశ్, శ్రీనివాసరావు, జోగినాయుడు, శంకర్, ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

### 15 శాతం వృద్ధితో ఆర్ఐఎన్ఎల్

# ముందుకు సాగుతుంది



పెదగంట్యాడ : రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్ - విశాఖ ఉక్కు) ప్రస్తుతం 15 శాతం వృద్ధితో ఉత్పత్తి అమ్మకాలు సాగిస్తోందని స్టీల్‌ప్లాంట్ సిఎమ్‌డి పికె రథ్ స్పష్టం చేశారు. ఆర్ఐఎన్ఎల్ 37వ వ్యవస్థాపక దినోత్సవం సోమవారం రాత్రి ఉక్కు నగరం తృష్ణా మైదానంలో ఘనంగా నిర్వహించారు. సిఎమ్‌డి పికె రథ్ జ్యోతిప్రజ్వలన చేసి వ్యవస్థాపక వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. తొలుత జమ్మూకశ్మీర్ పల్వామా అమరు వీరులకు సిఎమ్‌డి పికె రథ్, ఉక్కు డైరెక్టర్లు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో విశాఖ ఉక్కు కర్మాగారం రూ. 20వేల కోట్ల అమ్మకాలు సాధించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఆర్ఐఎన్ఎల్ నేడు 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకుందని, త్వరలోనే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం ఉత్పత్తి, మార్కెటింగ్, హెచ్ఆర్, వాణిజ్య రంగాలలో గణనీయమైన పురోగతిని సాధించిందన్నారు. కోక్-ఒవెన్ బ్యాటరీ -5, సెంట్రల్ డిస్పాచ్ యార్డు, కెబిఆర్ -2 ప్రాజెక్టుల నిర్మాణం ముందుకు సాగుతున్నాయన్నారు. రాయ్‌బరేలి, యూపీలోని ఫోర్డ్ వీల్ ప్లాంట్ నిర్మాణపు పనులు పూర్తి కావచ్చాయని ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచిన 79 మంది ఉద్యోగులకు జవహర్‌లాల్‌నెహ్రూ అవార్డులను, ఉక్కునగరం లోని పాఠశాలలకు పర్యావరణ అవార్డులను సిఎమ్‌డి చేతులమీదుగా అందజేశారు. ఉక్కు నగరంలోని విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్లేబ్యాక్ సింగర్ రితురాజ్‌మహంతి ఆలపించిన గేయాలు ఆహుతులను, ఉక్కు కుటుంబాలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉక్కు డైరెక్టర్లు పి రాయ్‌చౌధురి, కెసిదాస్, వివి వేణుగోపాలరావు, విస్టీల్ మహిళా సమితి అధ్యక్షురాలు శారధారథ్ పాల్గొన్నారు.

### జాతీయ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్‌లో నెం1

# సింహాచలం దేవస్థానం



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఖాతాలో మరోఅవార్డు చేరబోతుంది. దేవస్థానం చేపడుతున్న వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్ లో చేపట్టిన మరియు నిర్వహిస్తున్న విధి విధానాలకుగాను జాతీయ స్థాయిలో నెం 1 స్థానాన్ని కైవశం చేసుకుంది ఇందుకు సంబంధించిన అవార్డును ఈ నెల 25 వ తేదీన రాజధాని ఢిల్లీలో సింహాచలం దేవస్థానం ఈ ఓ కె .రామచంద్రమోహన్ ఈ అవార్డు అందుకోనున్నారు . సింహాచలం దేవస్థానం నెం 1 స్థానం కైవసం చేసుకోవడంతో ఆలయాధికారులు ఇతర సిబ్బంది హర్షం వ్యక్తంచేశారు.

### ఏపీ భవన్ క్యాంటిన్‌కు రాహుల్‌గాంధీ

ఢిల్లీ: ఏపీ భవన్ క్యాంటిన్‌కు కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ వచ్చారు. రాహుల్‌కు టీడీపీ నేత కంభంపాటి రామ్మోహన్ స్వాగతం పలికారు. ఏపీ పర్యటనకు ముందు రాహుల్ ఏపీ భవన్ వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నెల 22న తిరుపతిలో రాహుల్‌గాంధీ పర్యటించనున్నారు. ఏపీ పీసీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక హోదా భరోసా యాత్ర చేపట్టింది.

# ఐపీఎల్ 2 వారాల షెడ్యూలు విడుదల

### తొలి మ్యాచ్‌లో తలపడనున్న ధోనీ, కోహ్లీ సేనలు



ముంబయి: ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2019 సీజన్ షెడ్యూలును బీసీసీఐ విడుదల చేసింది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్, ప్రతిసారీ ఫేవరెట్‌గా బరిలోకి దిగే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడతాయి. మార్చి 23, శనివారం సాయంత్రం చెన్నై వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. కేవలం రెండు వారాలకే షెడ్యూలను ప్రకటించడం గమనార్హం. మార్చి 23 నుంచి ఏప్రిల్ 5 వరకు నిర్వహించే మ్యాచ్‌ల్ వివరాలే ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను అనుసరించి మిగతా మ్యాచ్‌ల వివరాలు ప్రకటిస్తారు. మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలు ఉన్నా యి. ఈ విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. అందుకే క్రికెట్ పాలకుల కమిటీతో సమాలోచనల తర్వాత రెండు వారాల షెడ్యూలను నిర్వాహకులు ప్రకటించారు. ఎన్నికల షెడ్యూలు విడుదలైతే పరిస్థితులను బట్టి ప్రస్తుత రెండు వారాల షెడ్యూల్లో మార్పులు చేసేందుకు ఆస్కారం ఉంది. రెండు వారాల వ్యవధిలో ఎనిమిది వేదికల్లో 17 మ్యాచ్‌లు జరుగుతాయి. అన్ని జట్లు నాలుగు, దిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐదు మ్యాచ్‌లు ఆడతాయి. రెండు సొంత మైదానం, రెండు ఇతర మైదానాల్లో ఉంటాయి.

# ఎన్నికల నిర్వహణలో సెక్టర్ అధికారులే ప్రధానం

### విశాఖ జిల్లా కలెక్టర్ కె.భాస్కర్



విశాఖపట్నం : సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో ప్రధాన పాత్ర సెక్టర్ అధికారులదని జిల్లా కలెక్టర్ కె.భాస్కర్ అన్నారు. మంగళవారం ఉదయం బుల్లయ్య కాలేజీ వద్దగల అంబేద్కర్ భవన్‌లో సెక్టర్ అధికారులు, నియోజకవర్గరిటర్నింగ్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధులలో అలసత్వం వహించకుండా ఎలక్షన్‌ల ప్రక్రియను సీరియస్ గా తీసుకొని ఎన్నికల నియమావళి ప్రకారం పక్కాగా తమకు కేటాయించిన విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికలు జరిగే రోజున ఎలక్షన్ మేనేజ్ మెంట్ అంతా సెక్టర్ అధికారులదే ప్రాముఖ్యత అని కాబట్టి నేటి నుంచే సరియైన ప్లానింగ్ తో పని చేయాలన్నారు. ప్రతి ఒక్క సెక్టర్ అధికారి రూట్ మాప్ ను తీసుకొని పోలింగ్ కేంద్రాలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. సెక్టర్ అధికారులు వారికి చెందిన సొంత నియోజక వర్గంలో (నేటివ్ ప్లేస్)లో ఎన్నికల విధులను నిర్వహించడానికి వీలు లేదని, కాబట్టి వెంటనే వారి నేటివిటీ వివరాలను తెలియజేయాలన్నారు.

ఓటర్ల జాబితాలో ఇంకా తమ పేర్లను నమోదు చేసుకొనని వారు నామినేషన్ల ఆఖరి రోజు వరకు నమోదు చేసుకొనుటకు అవకాశం ఉందన్నారు. నియోజక వర్గాలలో ఓటర్లు తమ పేర్లను ఆన్ లైన్ లో చెక్ చేసి ఒక వేళ మిస్ అయిన పక్షంలో వెంటనే ఓటర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇ వి ఎం లు, వివి పాట్లను వాడే పద్ధతులను బుక్ లో ఉన్న ప్రకారం ఎన్నికల విధులను నిర్వర్తించాలన్నారు. రాజకీయ పార్టీల వ్యక్తులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరిని సమానంగా గౌరవిస్తూ నిజాయితీతో సందేహాలకు తావు ఇవ్వకుండా పని చేయాలన్నారు. భారత ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసిన దగ్గర నుండి మోడల్ కోడ్ ప్రకటించిన మరుక్షణం నుండి కోడ్ వచ్చినట్లు లెక్క అని మోడల్ కోడ్ లో ఉన్న నియామవళిని ప్రకారం జాగ్రత్తగా విధులను నిర్వహించాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ లో ఫర్నిచర్ ,ర్యాంప్, మరుగుదొడ్డి, నిరంతర నీరు, విద్యుత్తు, త్రాగునీరు తప్పని సరిగా ఉండాలని కాబట్టి ప్రతి అధికారి ఇప్పటి నుండే అన్ని ఏర్పాట్లను గావించాలన్నారు. పోలింగ్ కేంద్రాలున్న అన్ని ప్రభుత్వ,ప్రవైట్ సంస్థలలో కూడా అన్ని మౌలిక వసతులు ఉండాలన్నారు. జి.వి.ఎం సి పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో కమిషనర్, ఏజెన్సీ ప్రాంతంలో ఐటిడిఎ, పి ఓ, గ్రామీణ ప్రాంతాలలో పి. ఓ ఎస్ ఎస్ ఎ, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ ఇ లు సైతెలిపిన మౌలిక వసతులను చేపడతారని, కావల్సిన నిధులు మంజూరయ్యాయన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాలననుసరించి ఎన్నికల ప్రక్రియ పరిశీలనకు ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేయడం జరుగుతుందని వీరు ఎప్పటి కప్పుడు ఈసిఐ నుండి వచ్చే విధి విధానాలను తెలుసుకొని రూల్స్ తూ.చ తప్పకుండా ఎన్నికల అధికారులకు తెలియ జేస్తారన్నారు. కాబట్టి సెక్టర్ అధికారులు తమకు వచ్చిన అనుమానాలను నివృత్తి చేసుకుంటూ క్లారిటితో శిక్షణ తీసుకోవాలన్నారు. ఇండియన్ డెమోక్రసీలో సార్వత్రిక ఎన్నికలు అనే పెద్ద కార్యక్రమంలో మనం భాగస్వామ్యులవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సబ్జెక్టును ప్రతి ఒక్కరూ ఛాలెంజ్ గా తీసుకొని పని చేయాలన్నారు.

జాయింట్ కలెక్టర్ శ్రీమతి జి.సృజన నేతృత్వంలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమంలో పాడేరు సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్ ,జెసి2 ఎం వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లావ్యాప్తంగా సెక్టర్ అధికారులు, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెతకంశెట్టి సేవలు మరువలేనివి

- భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు, అభిమానులు
- స్వచ్ఛందంగా అభిమానుల రక్తదాన శిబిరం ఏర్పాటు
- ఘనంగా అప్పలనరసింహం 83వ జయంతి వేడుకలు



కంచరపాలెం : ప్రభుత్వ విప్ , పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు తండ్రి స్వర్గీయ పెతకంశెట్టి అప్పలనరసింహం 83వ జయంతి వేడుకలు ఎమ్మెల్యే గణబాబు నివాసంలో మంగళవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ అప్పలనరసింహం చిత్రపటానికి పులమాలలు వేసి అంజలి ఘటించారు. స్థానిక డైమండ్ పార్క్ కూడలిలో ఉన్న పెతకంశెట్టి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్ కుమార్, వెలగపూడి రామకృష్ణబాబు, మాజీ ఎమ్మెల్యే ఎస్.ఎ. రెహమాన్, నడవ రాంబాబు, బుద్ధా శివాజీ, పీలా శ్రీనివాస్, గౌరీ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆడారి అప్పారావు, కర్రి అచ్యుతరావు, దాడి వెంకట రమేష్, మళ్ల గౌరిశంకర్, గోపాలపట్నం ఆదిత్య డిగ్రీ & పీజీ కాలేజి ప్రిన్సిపాల్ మురళీమోహన్ మరియు విద్యార్థులు, పలు సంఘాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, పెతకంశెట్టి అప్పలనరసింహం



శిష్య బృందం స్వచ్ఛందంగా తరలివచ్చి, నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ మేరకు ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో సుమారు 700 పైచిలుకు యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ 41వ వార్డు అధ్యక్షుడు పెంటకోట త్రినాధ్ ఆధ్వర్యంలో వార్డు యువ నాయకుడు కార్తీక్ (కుట్టా) యువసేన సభ్యులు, వార్డు నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com